ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**బుధవారము, ఆగస్టు 27, 2008**

**12 వ శా. స. XIV స. వాల్యూం -- VII నంబరు -- 3**

**శక సంవత్సరము – 1930, భాద్రపదం – 5**

**WEDNESDAY, THE 27th AUGUST, 2008**

**12 L.A. XIV S. VOL-- VII No. - 3**

**5 - Bhadra, 1930 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాథ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ కె. నగేష్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి.వెంకట కృష్ణ |
| | | శ్రీ జి.ఎల్. నర్సింహారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( పదునాల్గవ సమావేశము : మూడవ రోజు)

బుధవారము, ఆగస్టు **27, 2008**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానములు గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు(అనుబంధము-1)

3. సభా కార్యక్రమము

   రైతులకు కాంప్లెక్స్ ఎరువుల సరఫరా గురించి

4. ప్రభుత్వ బిల్లులు

   **2008,** ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

5. సభాసమక్షంలో ఉంచిన పత్రములు

6. సభా కార్యక్రమము

   టిడిపి శాసన సభ్యులు శ్రీ కరణం బలరాం సస్పెన్షన్ గురించి


--------------

# సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానములు గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today.

The First Adjournment Motion given notice of by Dr. Nagam Janardhan Reddy garu and others regarding acquiring agricultural lands from the poor ryots and allocating to various Corporate Organizations and SEZs in the State is dis-allowed.

The Second Adjournment Motion given notice of by Sri E. Rajender garu and others regarding sale of Government lands in and around Hyderabad and also in the districts of Telangana Region without keeping the land for future requirements is dis-allowed.

The Third Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding sale of Government lands to private persons without utilizing for public purpose and denying house sites to urban poor and regularizing the lands to the influential and denying to the poor is dis-allowed.

The Fourth Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding illegal cases on the people who are agitating peacefully for allotment of house sites in urban and rural areas in the State is dis-allowed.

The Fifth Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding collapse of civil infrastructure, specially roads and drains in the wake of recent rains in Greater Hyderabad Municipal Corporation Area (GHMC) is dis-allowed.

The Sixth Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding non-arrest of real culprits in the incidents occurred at Mecca Masjid, Gokul Chat and Lumbini Park in Hyderabad City during the year 2007 and non-establishment of 'OCTOPUS' Special Cell in Police Department and to bring a special law as 'MOKA' to control the ISI activities in the State is dis-allowed.

The Seventh Adjournment Motion given notice of by Sri Komlreddy Ramulu garu regarding immediate need for financial assistance to the dependent families of migrated workers of Metpalli, Karimnagar and Nizamabad who lost their lives in the yesterday's fire accident at Dubai is dis-allowed.

The Eighth and Last Adjournment Motion given notice of by Sri Gummadi Narsaiah garu regarding establishment of Coastal Corridor along with the long stretch of Coastal Area of the State snatching away the livelihood of lakhs of families of fishermen community, the ryots and others who are helping in safeguarding the Food Security to the State as well as the Country is dis-allowed.

As most of the Adjournment Motions can be taken up through ……..

جناب اکبر الدین اویسی: اسپیکر صاحب! شدید بارش کے باعث بالا پور کے پلا چیرو اور گرم چیرو تالاب اور بنڈلہ گوڑہ کا سوارام تالاب لبریز ہو کر ابل
پڑے ہیں۔ بارش کا پانی لوگوں کے گھروں میں گھس گیا ہے۔ اس سلسلہ میں immediate relief کے orders دینا ضروری ہے۔

డాక్టర్  యన్. జనార్థన్ రెడ్డి (నాగర్ కర్నూలు)॰  కనీసం  ఒక రోజైనా కనికరించండి సార్ .   ప్రజా సమస్యలను పట్టించుకోండి.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్)॰  యనమల రామకృష్ణుడుగారు స్పీకర్‌గా వున్నపుడు వాయిదా తీర్మానాలకు సంబంధించి ఒక్కొక్క దానికి రెండు నిముషాల చొప్పున సమయం ఇచ్చేవారు,  సమస్య తీవ్రత తగ్గిపోయేది.  అదే పద్ధతిని మీరు కూడా ఎడాప్ట్ చేయండి సార్.

మిస్టర్ స్పీకర్ ॰   పది నిముషాలలో ఇన్ని  వాయిదా తీర్మానాలపై చర్చ అయిపోతుందా?   ఎలా అవుతుంది?  Owaisi Saheb, the Flood issue and damages what you have quoted is listed in today's Agenda.

SRI AKBARUDDIN OWAISI(CHANDRAYAN GUTTA): It wo'nt come up.  By the time it is taken up, further damage will take place.  Immediate relief measures are needed.

MR. SPEAKER: It will be taken up today.

جناب اکبرالدین اویسی: جو بھی متعلقہ منسٹر صاحب ہیں، وہ اس سلسلہ میں احکامات جاری کریں تا کہ لوگوں کی پریشانیاں دور ہوسکیں۔ ان متاثرہ لوگوں کا کوئی پرسانِ حال نہیں ہے، ان کے پاس کھانے کے لئے کھانا نہیں ہے، ہماری جانب سے پکا کر کھلایا جا رہا ہے۔ وہ شادی خانوں میں پناہ لئے ہوئے ہیں۔ میں صرف یہی گذارش کرتا ہوں کہ immediate relief measures کے لئے instructions دے دیے جائیں۔ پرانے شہر کے دو تالابوں کے ٹوٹنے کی وجہ سے بہت تباہی و بربادی ہوئی ہے۔ میری constituency کے لوگوں کے گھروں میں پانی گھس گیا ہے، اور وہ لوگ اپنے گھروں کی چھتوں پر بیٹھے ہوئے ہیں۔ بلدیہ والے emergency squad کے موجود نہ ہونے کا عذر کر رہے ہیں۔ حکومت صرف اس بات کا تیقن دے دے کہ وہاں immediate relief measures فراہم کئے جائیں گے۔

DR. NAGAM JANARDHAN REDDY: Let the Government at least respond.

SRI AKBARUDDIN OWAISI: Let the Government react.

శ్రీ ఈటెల రాజేందర్ (కమలాపురం)॰   మన రాష్ట్రానికి చెందిన 22 మంది పేదవాళ్లు దుబాయిలో చనిపోయారు సార్.

MR. SPEAKER: There are about three different issues that have come up today. One is on the sale of Government lands, another is regarding recent floods and the third one is the issue raised by Sri Kishan Reddy garu.  There are also other issues raised regarding Dubai labour who have been affected.  There are four or five issues which have come up in the Adjournment Motions.

SRI AKBARUDDIN OWAISI: All the issues are important.  But the issue which I have raised is regarding suffering of the people due to overflow of the water reservoirs. Let the Government assure that immediate relief measures would be taken up.  This issue is very important.

డాక్టర్ యన్. జనార్ధన్ రెడ్డి : చివరికి స్కూల్ బిల్డింగ్స్‌ను కూడా గాంధీభవన్‌కు ధారాదత్తం చేస్తున్నారు, ఇక అసెంబ్లీ బిల్డింగ్‌ను కూడా రాసివ్వండి.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): మన సైలెంట్‌గా వుంటే అసెంబ్లీ బిల్డింగ్‌ను కూడా రాసిస్తారు వీళ్లు .

(At that juncture, the Members belonging to MIM Party trooped into the well and demanded the Government to announce immediate relief measures for the people affected by the recent heavy rains in twin cities.)

(Sri Komireddy Ramulu of Janata Pary also rushed to the well and demanded the Government to come to the rescue of bereaved families of fire victims belonging to Andhra Pradesh in Dubai).

MR. SPEAKER: Owaisi Saheb, what you have quoted is that there is some immediate concern in that area which needs immediate attention. I will call you and the concerned Minister to my Chambers. We can have a word and the matter can be resolved during the Tea Break itself. రాములుగారూ, మన రాష్ట్రానికి చెందిన పేదవారు ఎవరైతే దుబాయిలో చనిపోయారో, వారికి సంబంధించి ఎటువంటి సహాయ చర్యలు తీసుకోవాలో సంబంధిత మంత్రిగారితో చర్చిద్దాం . ఎందుకంటే ఇది External Affairs related matter కాబట్టి, మీరు వచ్చి మన మినిష్టర్‌గారికి కొన్ని సూచనలు చేస్తే, తర్వాత గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారితో మాట్లాడి తగు చర్యలు చేపట్టవచ్చు . We will have a meeting and sort it out.

(On the advice of Hon'ble Speaker, Sri Komireddy Ramulu went back and resumed his seat.)

ఉ.8.40

జనార్ధన్ రెడ్డిగారూ, మీరు చర్చ కావాలని అంటున్నారు. కాబట్టి ఎప్పుడు కావాలో నోటీస్ ఇవ్వండి. వి విల్ టేక్ ఇట్ అప్. నర్సింహయ్యగారు, వెంకటరెడ్డిగారు, రాజేందర్‌గారు ఇప్పుడు గవర్నమెంట్ ల్యాండ్స్ అనేది It is a very big subject. దీనికి చర్చ కావాలంటున్నారు. ఏ రోజు కావాలో నోటీసు ఇస్తే we will take it up.

శ్రీ చాడా వెంకట రెడ్డి(ఇందుర్తి): ఇళ్ల స్థలాలు లేక చాలామంది ఇబ్బంది పడుతున్నారు.

మిస్టర్ స్పీకర్: అడ్జర్న్‌మెంట్ మోషన్ను ఇచ్చారు. చర్చ కావాలంటున్నారు. చర్చ ఎప్పుడు కావాలో నోటీసు ఇవ్వండి. టేకప్ చేద్దాము.

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి: ఒక్క నిమిషం సమయం ఇవ్వండి సర్.

మిస్టర్ స్పీకర్: ఒక్క నిమిషంలో అయ్యేది కాదు. ఒక్క నిమిషంలో అంత పెద్ద అంశాన్ని మాట్లాడితే ఈ హౌస్‌లో లక్షల అంశాలు మాట్లాడేవారు. ఏ రూల్ క్రింద కావాలో చూసి టేకప్ చేద్దాము. జనార్ధన్ రెడ్డిగారూ,

regarding sale of Government lands, you have given an Adjournment Motion. Similarly, some other Adjournment Motions have been given by the other Floor Leaders of CPI, CPM, TRS. They are almost similar. They are on the same lines. You will give notice. ఏ రోజు టేకప్ చేయాలో I will consult and fix it up.

శ్రీ చాడా వెంకటరెడ్డిః ఎజెండా పక్కకు పోతే ఎలా?

శ్రీ ఇ. రాజేందర్ః ఏ రోజు ఎజెండా ఆ రోజు పూర్తి కావాలని అనుకున్నాము కదా , ఆ విధంగా అయిందా?

శ్రీ నోముల నర్సింహయ్యః భూములకు సంబంధించి అస్యూరెన్స్ ఇవ్వండి.

MR. SPEAKER: You are all talking logic. Let us come to a logical conclusion. ఏ రూల్ క్రింద అనేది ఈ రోజు మీతో మట్లాడి ఫిక్స్ చేస్తాను. భూములకు సంబంధించి సిపిఎమ్, సిపిఐ, టిఆర్ఎస్ ఆల్ పొలిటికల్ పార్టీస్ వారు ఇచ్చారు. వాటిని ఎలా టేకప్ చేయాలో I will consult with all of you. మీతో మాట్లాడి లిస్ట్ చేస్తాను.

శ్రీ చాడా వెంకట రెడ్డిః బిఎసిలో అడిగాము. It is a burning issue.

శ్రీ ఇ. రాజేందర్ః రాబోయే తరాలకు ఒక్క జాగా కూడా ఉండదు.

శ్రీ నోముల నర్సింహయ్యఃవచ్చే తరాల వారికి భూమి ఉంటుందా?

మిస్టర్ స్పీకర్ః మీరు ఇచ్చిన ఎజెండాను పూర్తి చేద్దాము. మీరు కూర్చుంటే క్వశ్చన్ అవర్ టేకప్ చేస్తాను. ఈ రోజు ఎజెండా పూర్తి చేద్దాము. ఈ రోజు టీ బ్రేక్‌లో దయచేసి రండి. Invitation to the Speaker's Chambers is open hours. Any time you can come.

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమయత్‌నగర్)ః దుబాయ్‌లో చనిపోయిన వారిగురించి మీటింగ్ పెడాతానని అన్నారు. ముఖ్యమంత్రిగారు ఆఫీస్ ముందు 30 మంది చనిపోతే ఏమి లేదు. సంవత్సరం అయింది. దాని గురించి మీటింగు పెట్టండి. అక్కడ చనిపోయారు, ఇక్కడ చంపబడ్డారు.

MR. SPEAKER: You come and meet me. మీరు కూడా రండి . Your issue will also be taken up. అది కూడా టేకప్ చేద్దాము.

శ్రీ జి.కిషన్ రెడ్డిః 30 మంది చనిపోయి సంవత్సరం అయింది సర్. గోకుల్ ఛాట్‌లో, ముఖ్యమంత్రిగారి ఆఫీసు ముందు చంపబడ్డారు.

MR. SPEAKER: You kindly meet me in my Chambers. It will be resolved. We will find a way out. You come and meet me.

శ్రీ జి. కిషన్ రెడ్డిః నాలుగున్నర సంవత్సరాల నుండి మీ దగ్గరకు వస్తున్నాను. హోమ్ మినిస్టర్‌గారితో మీటింగ్ పెట్టండి. ఈ సబ్జక్ట్ గురించి మాట్లాడడానికి మీటింగ్ పెట్టండి

మిస్టర్ స్పీకర్ః ఈ సబ్జక్ట్‌పై మాట్లాడాడానికి ఛాంబర్స్‌కు రండి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

14వ సమావేశం

రైతులకు కాంప్లెక్స్ ఎరువుల సరఫరా

ప్రశ్న నెం. 11 (9726)

సర్వశ్రీ

డి. నరేంద్ర కుమార్, (పొన్నూరు)

కె. హరీశ్వర్ రెడ్డి, (పరిగి)

వి. నరేందర్ రెడ్డి, (మహబూబాబాద్)

కె. బలరామ కృష్ణ మూర్తి, (ఉప్లాంక్)

ఎన్. అమరనాథ రెడ్డి, (పుంగనూరు)

పి. నారాయణస్వామి నాయుడు, (భోగాపురం)

దేవినేని ఉమామహేశ్వర రావు, (నందిగామ)

~~ఎల్.పి.ఎల్.,~~

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్రంలో కాంప్లెక్సు ఎరువులను సక్రమంగా సరఫరా చేయనందువల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవమేనా;

బి) ప్రస్తుత సంవత్సరానికి మార్కెటులో వున్న డిమాండు తీర్చడానికి అవసరమైన ఎరువుల పరిమాణం ఎంత;

సి) మార్కెటులో లభ్యంగావున్న వివిధ రకాల ఎరువుల పరిమాణం ఎంత?

~~సమాధానం~~

వ్యవసాయ శాఖా మంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి) :

ఎ) లేదండి. రైతులకు అవసరమైనంత మేరకు ఎరువులను సరఫరా చేసేటట్లు చూడడానికి వీలుగా విస్తృతమైన ఏర్పాట్లు చేయడమయింది.

బి) గత సంవత్సరాలలోని సరఫరాను దృష్టిలో ఉంచుకుంటూ, 2008, ఖరీఫ్, రబీ సీజన్లకోసం వివిధ రకాల ఎరువుల ఆవశ్యకతను ఈ క్రింది విధంగా ఎంఒఎఫ్ / కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయడమయింది.

(మెట్రిక్ టన్నులు లక్షలలో)

| | | ఖరీఫ్ | రబీ |
|---|---|---|---|
| 1. | డి.ఎ.పి. | 4.25 | 4.50 |
| 2. | కాంప్లెక్సు ఎరువులు | 9.50 | 11.50 |
| 3. | యూరియా | 13.50 | 14.50 |
| 4. | ఇతర రకాల ఎరువులు | 5.25 | 6.78 |
| | మొత్తం | 32.50 | 37.28 |

సి) 2008, ఏప్రిలు 1వ తేదీ నుండి 2008, ఆగష్టు 22వ తేదీవరకు సరఫరా చేసిన వివిధ రకాలైన ఎరువుల పరిమాణాన్ని ఈ క్రింద వివరించడమయింది:

(మెట్రిక్ టన్నులు లక్షలలో)

| | | ఖరీఫ్ |
|---|---|---|
| 1. | డి.ఎ.పి. | 3.56 |
| 2. | కాంప్లెక్సు ఎరువులు | 5.60 |
| 3. | యూరియా | 8.89 |
| 4. | ఇతర రకాల ఎరువులు | 3.53 |
| | మొత్తం | 21.58 |

-3-

2008, సెప్టెంబరు చివరినాటికి మిగిలిన ఎరువుల మొత్తాన్ని కూడా సరఫరా చేయడమవుతుంది.

(పై సమాధానం గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది.)

వ్యవసాయ, సహకార శాఖ, యు.ఓ. నోటు నెం.10850/వ్యవసాయ.V/ఎ1/08-2,
తేది: 25-8-2008.

శ్రీ డి. నరేంద్ర కుమార్: మంత్రిగారిని మరొకసారి మీ ద్వారా అడుగుతున్నాను. మాకు కొంత వినపడలేదు. ఈ సమాధానానికి కట్టుబడి ఉన్నారా అనేది కన్‌ఫర్మ్ చేస్తే సప్లిమెంటరీస్ అడుగుతాను. అధికారులు తప్పుదోవ పట్టించారా? మంత్రిగారు ఉద్దేశ్యపూర్వకంగా చెప్పారా ? ఏమిటనేది తెలియాలి.

ఉ 8.50

Whether he confines to his statement? Otherwise, I will bring some facts to your kind notice. I will ask the Minister for Agriculture. వ్యవసాయ శాఖా మంత్రిని తిరిగి ఒకసారి మొదటి ప్రశ్నకు సమాధానం ఆయన కరెక్ట్ అని భావిస్తున్నారా? భావిస్తున్నారని చెబితే నేను వెళతాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి : అతనికి వున్న అనుమానాలు ఏమిటో చెబితే నేను నివృత్తి చేస్తాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : స్పీకర్ సర్, మంత్రిగారి సమాధానం కొరకు ప్రశ్నను మేము స్పష్టంగా అడిగాము. రాష్ట్రంలో కాంప్లెక్స్ ఎరువులను సక్రమంగా సరఫరా చేయనందువల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవమేనా అంటే లేదండీ. రైతులకు అవసరమైనంతమేరకు ఎరువులను సరఫరా చేసేటట్లు చూడడానికి వీలుగా విస్తృతమైన ఏర్పాట్లు చేశాము అని చెప్పారు. అంటే అధ్యక్షా, ఇప్పుడు రఘువీరారెడ్డి గారికి బయట ఒక పేరుంది. మన పాత సినిమాలో చూస్తాము మాయల మరాఠీ అని. ఈయన మాటల మరాఠీ. చెప్పింది చెప్పకుండా, మాట్లాడింది మాట్లాడకుండా అబద్ధాన్ని కూడా నిజంగా చెప్పే ధైర్యం ఎవరికి వుందంటే ఆయనకు సర్. నేను మంత్రిగారిని అడుగుతున్నాను ముందుగా. ఇది వ్యవసాయ శాఖ స్టేట్‌మెంట్ అధ్యక్షా. జూలై, ఆగస్టు నెలల్లో కాంప్లెక్స్ ఎరువుల రిక్వైర్‌మెంట్‌కు సంబంధించి వ్యవసాయ శాఖా మంత్రిగారు 22.8.08 తేదీ నాటిది ఇక్కడ సమాధానం చేశారు. ఈ స్టేట్‌మెంట్ 23.8.08 నాటికి ఈ రాష్ట్రంలో వున్న కాంప్లెక్స్ ఎరువుల రిక్వైర్‌మెంట్‌కు సంబంధించిన స్టేట్‌మెంట్‌ను ఒకసారి మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే జూలై నెలలో నాలుగు లక్షలా నలభై వేల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు రాష్ట్రానికి కావాలని అనుకున్నారు. రాష్ట్రానికి వచ్చింది ఎంతంటే మూడు లక్షలా ఎనభై ఎనిమిది వేల మూడువందల యాభై ఒక్క మెట్రిక్ టన్నులు. అంటే 51 వేల మెట్రిక్ టన్నులు జూలై నెలలో షార్టేజ్ వున్నాయి కాంప్లెక్స్ ఎరువులు. అది ఆగస్టు నెల 25వ తారీఖు నాటికి, ఆగస్టు నాటికి రిక్వైర్‌మెంట్ 2 లక్షలా 50 వేలు అని ప్రభుత్వం అనుకుంది, ప్లాన్ చేసుకుంది మూడు లక్షలా మూడు వేల టన్నులకు. రాష్ట్రానికి వచ్చింది రెండు లక్షలా మూడు వేలు. అంటే లక్ష మెట్రిక్ టన్నులు వాళ్లు అనుకున్నా దానికంటే ఇవాళ ఆగస్టు నెలకే షార్టేజ్ సప్లయ్ వుంది. బాధ్యతారాహిత్యంగా ఈ సభను తప్పుదోవ పట్టిస్తున్నారనేది మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే మంత్రులు సభకు జవాబుదారీ. బయట వున్న రైతాంగానికి జవాబుదారీ. అటువంటి మంత్రులు వాస్తవాలను కూడా పరిగణనలోకి తీసుకోకుండా సభను తప్పుదోవ పట్టించే విధంగా, రైతులను వంచించే విధంగా మాట్లాడుతుంటే చాలా బాధాకరంగా వుంది. ఎందుకంటే కొంత సమయం నాకు మీరు ఇవ్వాలి. ఇవ్వాళ మనం చూస్తున్నాము. ఆదిలాబాద్ నుండి అనంతపురం వరకూ తీసుకోండి. శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకూ తీసుకోండి. ఒక్కరైనా ఇక్కడ వున్న ఎంఎల్ఏలు కావచ్చు గుండెమీద చేయి వేసుకొని చెప్పమనండి మా జిల్లాలో ఎరువుల కొరత లేదు అని. రైతాంగం రోడ్డు ఎక్కడం లేదా? రైతులు గంటల తరబడి క్యూలో నిలబడడం లేదా? రైతులకు పోలీసు స్టేషన్‌లో ఎరువులను పంచవలసిన పని లేదు. మనం ఎన్నికలప్పుడు చూశాము. ఓటు వేయడానికి వెళితే వేలిమీద చుక్క పెడతారు. ఇవాళ ఎరువులు ఇస్తే వేలి మీద చుక్క పెడుతున్నారు. గంటల తరబడి క్యూలో నిలబడితే 5 ఎకరాలు వున్న రైతుకు ఇచ్చేది ఎంత అధ్యక్షా అంటే ఒక బస్తా. అటువంటి పరిస్థితి రాష్ట్రంలో వుంది. మంత్రిగారు కొరత లేదని మాట్లాడారంటే ఇంతకంటే సిగ్గుచేటు అయిన విషయం ఇంకొకటి లేదు. ఎందుకంటే నేను చెబుతున్నాను. రాజకీయాల కోసం నేను మాట్లాడడం లేదు. ఇవాళ రైతు కుటుంబం నుండి వచ్చి రైతు బిడ్డగా, ప్రజా ప్రతినిధిగా ఎన్నికై మా జిల్లాలో నేను

చెబుతున్నాను అధ్యక్షా. మంత్రిగారిని నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఈ ప్రభుత్వం యొక్క అగ్రికల్చర్, వ్యవసాయ శాఖ లెక్కలు మా జిల్లాకు సంబంధించి మా జిల్లాలో జూలై నెలలో 8 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు, కాంప్లెక్స్ ఎరువులు రావాలి. షార్టేజ్ జూలై నెలలో ఎంత అధ్యక్షా? జూలై నెలలో రావలసిన కాంప్లెక్స్ ఎరువులు 32 వేల 148 మెట్రిక్ టన్నులు అయితే మా జిల్లాకు ఇప్పటివరకూ 13 వేల 905 మెట్రిక్ టన్నులు షార్టేజ్ వుందంటారా, లేదంటారా? వ్యవసాయ సీజన్ అయిపోతావుందని నేను చెబుతున్నాను. 15,20 రోజుల క్రితం నాట్లు వేసి కూడా ఇవాళ రైతులు కనీసం వేసిన పంటకు కూడా ఎరువులు వేసే దిక్కులేక, ఎరువుల కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి వస్తే, ఇంత దారుణంగా మంత్రిగారు మాట్లాడుతూ వుంటే ఎంతవరకూ సమంజసమని నేను అడుగుతున్నాను. నేను మీ ముందు కూడా కోరుతున్నాను. సభను తప్పుదోవ పట్టించే విధంగా మంత్రిగారు ఇక్కడ తప్పుడు ప్రకటనలు ఇచ్చారు. నేను నిరూపించడానికి సిద్ధం. ఇది అగ్రికల్చర్, వ్యవసాయ డిపార్టుమెంట్‌కు సంబంధించిన వెబ్ సైట్‌లో పెట్టిన సమాచారం. ఈ కాగితాన్ని ఓపెన్ చేద్దాము. మంత్రిగారికి నేను నిరూపిస్తాను మీరు రాజీనామా చేయండి, నిరూపించకపోతే నేను రాజీనామా చేస్తాను. ఈ రాష్ట్రంలో ఎరువుల కొరత వున్న వాస్తవాలను బయట పెట్టకుండా రైతాంగాన్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాలా దారుణమైనటువంటి విషయం అని కూడా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, నరేంద్ర కుమార్ గారు చాలా హైపిచ్‌లో మాట్లాడుతున్నారు. అతను రైతు బిడ్డ అయితే నేను ఇప్పటికీ కూడా ప్రాక్టయిజింగ్ ఫార్మర్‌ని. Don't forget. అధ్యక్షా, ఒక్కటి ఏమిటంటే ఎరువుల వినియోగం ఏ విధంగా స్టడీగా జరుగుతుందని చెప్పడానికి సభ ముందు వుంచుతాను. 2003-04లో 39 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఈ రాష్ట్రంలో వాడితే 2004-05లో 41 లక్షల మెట్రిక్ టన్నులు, 2005-06లో 53 లక్షల మెట్రిక్ టన్నులు, 2006-07లో 51 లక్షల మెట్రిక్ టన్నులు, 2007-08లో 53 లక్షల మెట్రిక్ టన్నులు. ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే ఇంకా ఎక్కువ కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాము. వాళ్లు దానిని ఇవ్వడానికి కూడా ఒప్పుకోవడం జరిగింది. ఖరీఫ్‌కి దాదాపు 29 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుంది. ఇప్పటికే సప్లయ్ చేసినటువంటిది కూడా మీ దృష్టికి తీసుకువస్తాను. యూరియాకి సంబంధించి పోయిన సంవత్సరం ఇదే 25 ఆగస్టుకి 8 లక్షలా 26 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులోకి తెస్తే, ఈ ఆగస్టు 25వ తేదీకి 9 లక్షలా 18 వేల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో వుంచాము. గత సంవత్సరం డిఏపి ఆగస్టు 25వ తేదీ నాటికి 2 లక్షలా 75 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో వుంచితే ఈ సంవత్సరం ఆగస్టు 25వ తేదీకి 3 లక్షలా 75 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో వుంచాము. మ్యూరేటా పొటాష్ 1 లక్షా 43 వేల మెట్రిక్ టన్నులు గత సంవత్సరం ఆగస్టు 25వ తేదీ లోపల వుంచితే ఇప్పటికే 1 లక్షా 68 వేల మెట్రిక్ టన్నులు మ్యూరేటా పొటాష్‌ను రైతులకు అందుబాటులో వుంచాము. కాంప్లెక్స్ ఎరువులు గత సంవత్సరం ఆగస్టు 25వ తేదీవరకూ 6 లక్షలా 10 వేల మెట్రిక్ టన్నులు రావలసి వుంది. ఈ సంవత్సరం 6 లక్షలా 2 వేల మెట్రిక్ టన్నులు. ఒక 8 వేల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్‌లో తక్కువ వుంది. మిగతాది అంతా ఎక్కువ వుంది. టోటల్‌గా లాస్ట్ ఇయర్ ఆగస్టు 25వ తేదీకి 18 లక్షలా 54 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో వుంచితే, ఇప్పటికే 20 లక్షలా 63 వేల మెట్రిక్ టన్నులు ఇక్కడ వుంచడం జరిగింది. ఇంకా బ్యాలెన్స్ మరో 9 లక్షల మెట్రిక్ టన్నులు రావలసి వుంది. తప్పకుండా దానిని కూడా తీసుకొని రావడం జరుగుతుంది. నేను గౌరవ సభ్యులకు మనవి చేసేది ఒక్కటే. ఇది కొరత వుంటే కొరత లేదని చెప్పవలసిన అవసరం ఏమి వుంది? కొరత వుంటే కొరత లేదని చెప్పవలసిన అవసరం లేదు. మేము గత 15 రోజుల క్రితం కరెంటు కొరత వుందని అన్నాము. కరెంటు దొరకడం లేదని అన్నాము. ఇబ్బంది వుందని అన్నాము. అందుకోసం గృహ అవసరాల కోసం అని ఇండస్ట్రీలకు కట్ చేశాము. ఎరువుల

కొరత వుంటే వుందని చెబుతాము. ఈ రోజు భారత ప్రభుత్వం అవసరం వున్నంత మేరకు ఎరువులు ఇస్తూ వుంది.

ఉ.9.00

నాలుగేళ్ల క్రితం 15 వేల కోట్ల రూపాయల సబ్సిడీ ఉండేది. ఈ సంవత్సరం భారతప్రభుత్వం మరో ఆలోచన చెయ్యకుండా ఇరవై వేల కోట్ల రూపాయలకు ఆ సబ్సిడీని పెంచారు. ఈ మొత్తాన్ని భారతప్రభుత్వం వారే భరించి మనకు ఎరువులు సరఫరా చేస్తున్నారు. ఎప్పుడైతే సబ్సిడీ పెరిగిందో అప్పటి నుండి ఒక ప్రచారం మొదలయ్యింది.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు! ఈరోజు మనకి ఇదే అంశం పై షార్ట్ డిస్కషన్ ఉంది. అప్పుడు వివరంగా చెప్పండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఎరువులు సరఫరా చెయ్యడానికి అన్ని చర్యలు తీసుకుంటాము. It is also a fact. కొన్ని చోట్ల రైతులు అవసరం అని దుకాణాలకు వెళ్లినప్పుడు ఎరువులు దొరకక ఇబ్బందులు పడిన మాట వాస్తవం. కొన్ని చోట్ల సప్లై విషయంలో రెండు, మూడు రోజులు ఆలస్యం అయిన మాట వాస్తవం. మిజైల్స్ రావడంలో కొన్ని ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవం. అవసరం ఉన్న దాని కంటే ఎక్కువ ఎరువులే ఉంచాము. అరవై మూడు లక్షల హెక్టార్లలో రైతులు పంట వెయ్యాలి. ఒక కోటి ఎనభై మూడు లక్షల బస్తాల కాంప్లెక్స్ డి.ఎ.పి ఎరువులను ఇప్పటికే అందుబాటులో ఉంచాము. ఒకొక్క ఎకరానికి మూడు బస్తాల ఎరువులు అవసరం పడతాయి. ఎరువుల సరఫరాలో లోటుపాట్లు ఉంటే సవరించడం జరుగుతోందని, రైతులకు ఇబ్బందులు లేకుండా చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్: అధ్యక్షా, మంత్రి గారి సమాధానం వింటే చాలా బాధ కలుగుతుంది. ఆయన ముందు వివరాలు పెట్టాము. ఆయన వాటి గురించి చెప్పకుండా, విస్తీర్ణం పెరిగింది, గత సంవత్సరం ఇంత ఇచ్చాము, ఈ సంవత్సరం ఇంత ఇస్తున్నాము అని చెబుతున్నారు. నేను మంత్రి గారితో ఛాలెంజ్ చేస్తున్నాను. రాష్ట్రంలోని ఏ జిల్లాకైనా వెళ్దాము, ఎరువుల కొరత లేదని ఎక్కడైనా రైతులు చెబితే ఖచ్చితంగా నేను సభా ముఖంగా ఆయనకు క్షమాపణ చెబుతాను. పోనీ, మా జిల్లాకే రమ్మనండి, నేను నిరూపిస్తాను.

మిస్టర్ స్పీకర్: నరేంద్రకుమార్ గారు! షార్టేజ్ ఉందని మంత్రి గారు చెబుతున్నారు. ఇది ప్రశ్నోత్తరాల సమయం.

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఎరువుల సమస్య ఉంది. రైతులు ఇబ్బంది పడుతున్నారు. రైతులకు పదిహేను, ఇరవై రోజుల నుండి ఎరువులు దొరక్క వ్యవసాయం మానివేసి షాపుల చుట్టూ తిరగవలసి వస్తుంది. మంత్రి గారేమో, ఎరువుల కొంత లేదు, కావలసిన ఎరువుల బస్తాలున్నాయని చెబుతున్నారు. ఎరువుల కొంత ఉందని నిరూపించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. వాస్తవాలను పక్కనపెడుతున్నారు.

MR. SPEAKER: Narendra Kumar garu, the Minister will reply now.

శ్రీ డి. నరేంద్రకుమార్: నేను మంత్రి గారికి స్పెసిఫిక్‌గా చెప్పాను. వ్యవసాయానికి కావలసిన కాంప్లెక్స్ ఎరువులకు సంబంధించిన వివరాలు వెబ్‌సైట్‌లో పెట్టారు. రెండు నెలలలో లక్షా యాభై ఒక్క వేల ఎకరాలకు కావలసిన కాంప్లెక్స్ ఎరువులు షార్టేజ్ ఉందని అందులో తెలియపరిచారు. మంత్రి గారేమో కొరత లేదని చెబుతున్నారు. రైతులు రోడ్ల మీద పడుతున్నారు, వారి పై పోలీసులు లాఠీఛార్జ్ చేస్తున్నారు. వరంగల్‌లో ఉప్పలయ్య అనే రైతు ఎరువుల కోసం వెళ్లి చనిపోయాడు. ఎరువుల కొరత ఉందని, అవసరానికి అనుగుణంగా ఎరువుల లభ్యత లేదని నిరూపించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. నిరూపించకపోతే నేను రాజీనామా చేస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సభలో లేరు. రాష్ట్రంలోని రైతాంగం అల్లాడుతుంది. మంత్రి గారిచ్చిన సమాధానం పూర్తిగా సత్యదూరం. నేను కొన్ని ఉప ప్రశ్నలు వేస్తాను. మంత్రి గారు వివరణ ఇస్తే సంతృప్తి చెందడానికి కొంత అవకాశం ఉంటుంది. వారు లంబాచోడ లెక్కలు గట్టిగా చెప్పారు. ఈ సంవత్సరం వర్షాలు పడలేదు. వర్షాలు పడకపోవడం వల్ల సేద్యం తగ్గిందా, పెరిగిందా? భూగర్భజలాలు లేకపోవడం వల్ల బావుల సేద్యం తగ్గిందా, పెరిగిందా? అసలు ఎరువుల కొరతే లేదని మంత్రి గారు చెబుతున్నారు. ఇంత పెద్ద తప్పుడు మాటను వారు నిండు సభలో చెప్పారు. సుమారుగా అయిదు కర్మాగారాలు మూసివేయడం జరిగింది. రామగుండం కర్మాగారం, బ్రహ్మపుత్ర ఫెర్టిలైజర్ కార్పొరేషన్, ఇఫ్కో మొదలగునవి మూతపడ్డాయి. కావలసిన రాయితీలు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఇవ్వకపోవడం వల్ల అవి మూతపడ్డాయి. జానారెడ్డి గారు ఈ సభలో లేరు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు ఉన్నారు. మా ఏరియాకు ఒకసారి రమ్మనండి. నేను స్వయంగా ఒకసారి వరంగల్ నుండి ఫోన్ చేసాను. మాటలతో బాధలను తీర్చలేరని మంత్రి గారికి చెబుతున్నాను. ఎరువుల కొరత లేదని వారు సభకు తప్పుడు సమాచారాన్ని ఇచ్చారు. నేను తప్పుడు వాదన చేసానని తేలితే నా మీద చర్య తీసుకోండి. వారు తప్పుడు సమాచారం ఇచ్చారని తేలితే వారిపై చర్య తీసుకోవాలి. మంత్రి గారు మహామేధావి. కేంద్ర రాష్ట్రప్రభుత్వాల సోషియో ఎకనామిక్ సర్వే రిపోర్ట్ చూడండి. కొరత లేదని చెబితే వారు ఆత్మవంచన చేసుకున్నటే! ప్రతి సొసైటి పదిహేను, ఇరవై లారీలకు డబ్బు కడితే కేవలం అయిదు లారీల ఎరువులే వస్తున్నాయి. కేవలం మాటలు చెబుతున్నారు. ఇది అత్యంత బాధాకరం. ఈ విషయం పై మంత్రి గారు వివరంగా సమాధానం చెప్పాలి.

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, ఇంత తీవ్రమైన సమస్యకు మంత్రి గారు సింపుల్‌గా కొరత ఉందని చెబుతుంటే చాలా బాధ వేసింది. ఈ సంవత్సరం 84 లక్షల హెక్టార్లను సాగు చెయ్యాలని నిర్ణయించిన మాట వాస్తవమా, కాదా?
ఉ.9.10

మంత్రిగారే చెబుతున్నారు. పంటలమార్పిడి విధానంలో శాస్త్రీయంగా ఇన్ని లక్షల టన్నుల ఎరువులు అవసరమవుతాయని లెక్కలే లేవు. ప్రభుత్వం చెబుతున్నవన్నీ కాకి లెక్కలే. వారు ముప్పై రెండు లక్షల టన్నుల ఎరువులు అవసరమవుతాయని నిర్ణయించుకున్నారు. వారు చెబుతున్న లెక్కల ప్రకారం ఇరవై లక్షల మెట్రిక్ టన్నుల పైబడి లేదని చెబుతున్నారు. ఎప్పటికి సరఫరా చేస్తారు? ఖరీఫ్ సీజన్ పూర్తయిన తరువాత సప్లై చేస్తారా? సంవత్సరం తరువాత సరఫరా చేస్తారా? వారు చెబుతున్నట్లుగా మొత్తం దేశవ్యాప్తంగా ఆహారధాన్యాల కొరత ఏర్పడిందని, కావున మన రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి పెంచాల్సిన అవసరముందని చెబుతున్నారు. లక్షా తొంభై ఆరు వేల టన్నుల నుంచి రెండు లక్షలటన్నులు టార్గెట్‌గా నిర్ణయించుకున్న మాట

వాస్తవమా? కాదా? స్వయంగా ముఖ్యమంత్రిగారు కల్పించుకొని ఒక్కొక్క జిల్లాకు ఒక్కో ఐఏఎస్ అధికారిని ఎందుకు ఇన్‌ఛార్జిగా వేశారు? జిల్లా యంత్రాంగం అంతా కలెక్టర్ నాయకత్వంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేసి ఎన్ని రోజులు సరఫరా చేసినా కూడా ఈనాటికి కూడా ఎరువులు అందలేదు అంటే ప్రభుత్వం పూర్తిస్థాయిలో వైఫల్యం చెందిందని నిర్ద్వందంగా అంగీకరించాలి. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్నది. మా పార్టీ పార్లమెంటు సభ్యుల నాయకత్వంలో మా పార్టీవారు కేంద్ర రసాయనాల శాఖామంత్రి రామ్‌విలాస్ పాశ్వాన్‌గారి వద్దకు వెళ్లి కలిసినపుడు వారి ఏమి చెప్పారంటే, కేంద్రంనుంచి రాష్ట్రం కోరినంత పరిమాణంలో అందిస్తున్నాం, ఇంకా వారు ఎంత మొత్తం కావాలంటే అంత మొత్తం అందించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అయినా రాష్ట్రంలో ఎరువుల కొరత ఉన్నందుకు ప్రభుత్వం వైఫల్యమే కారణమని చెప్పాల్సిన అవసరముంది.

శ్రీ చాడ వెంకటరెడ్డిః అధ్యక్షా, వ్యవసాయ శాఖమంత్రిగారిచ్చిన సమాధానం చూస్తే పూర్తి అబద్ధాలతో, తప్పుల తడకగా ఉంది. మన రాష్ట్రంలోని రైతులందరూ ఎరువులకోసం ఆందోళనలు చేస్తున్నారు. ఎరువుల కొరత ఉందని ఇంటా, బయటా, వాడవాడలా ఆందోళనలు జరుగుతుంటే, కళ్లుండీ చూడలేని కబోదిగా ఈ ప్రభుత్వం ఉంది. వాస్తవంగా చూస్తే కేంద్ర ప్రభుత్వం లక్షా ఇరవై వేల కోట్ల రూపాయలు సబ్సిడీగా కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని చెబుతున్నారు. వాస్తవమే. అయితే కేంద్ర ప్రభుత్వం కెమికల్ కంపెనీలతో ఎప్పుడు ఒప్పందం కుదుర్చుకున్నది? దానికి గల కారణాలేమిటి? ఇప్పుడు ఎరువుల సరఫరాకు సంబంధించి రాష్ట్రంలో అన్ని చోట్లా ఆందోళనలు జరుగుతున్నాయి. ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్‌లలో రైతులు ఆందోళనలు చేపట్టిన విషయం వాస్తవం కాదా? లాఠీ ఛార్జిలో ఎంత మంది తలలు పగిలాయి? పోలీసులు ఎన్నిసార్లు లాఠీ చార్జి చేశారు? ఇవన్నీ చూసి కూడా ఎరువుల కొరత లేదంటే పూర్తిగా సభను తప్పుదోవ పట్టించడంతోబాటు రైతులను కించపరుస్తూ మాట్లాడడం సరైనది కాదు. నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. జూన్, జూలై, ఆగస్టు నెలలో ఏ ఏ జిల్లాకు ఎన్ని టన్నుల ఎరువులు కేటాయించారు? రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతవల్ల జిల్లాలకు కేటాయింపులో జరిగిన తప్పులవల్ల, సరిగా కేటాయించనందువల్ల కొరత వచ్చిందని కేంద్ర మంత్రి రాంవిలాస్ పాశ్వాన్‌గారు ఆయన తనను కలిసిన డెలిగేట్స్‌కు చెప్పారు. ఈరోజు రాష్ట్రంలో ఎరువుల కొరత లేదనుకుంటే ముఖ్యమంత్రిగారు ఒక్కొక్క జిల్లాకు ప్రత్యేకంగా ఐఏఎస్ అధికార్లను ఇన్‌ఛార్జిలుగా వేసి, జిల్లా కలెక్టరు, మండల తహశీల్దార్లు, వ్యవసాయాధికారులు ఎందుకు పంపిణీ చేస్తున్నారు? శాసనసభకు తప్పుడు సమాచారం ఎందుకు ఇవ్వాలి? రాష్ట్రంలోని రైతులందరూ ఆందోళనతో ఉన్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం లోపాలను ఒప్పుకొని రైతులకు అవసరమైన పరిమాణంలో ఎరువులను సరఫరా చేసేందుకు ఆలోచించాలే తప్ప సభను తప్పుదోవ పట్టించడం, రైతులను అవమానించడం సరైనది కాదు.

శ్రీ జి.కిషన్‌రెడ్డి ః అధ్యక్షా, అసలు మన రాష్ట్రానికి ఎంత మొత్తం ఎరువులు అవసరమో ఈ ప్రభుత్వానికి ముందు తెలియదా? మంత్రిగారు ఇప్పుడు సభలో ఎరువుల కొరత ఉన్నది నిజమని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వంనుంచి ఎంత పరిమాణంలో ఎరువులు కేటాయించబడ్డాయి? అవసరమనుకుంటే విదేశాలనుంచి దిగుమతి చేసుకోవచ్చు. ఎన్నో దేశాలు రసాయనిక ఎరువులను అమ్మడానికి సిద్ధంగా ఉన్నాయి. మీరు ఎందుకు దిగుమతి చేసుకోవడంలేదు. ఈ విషయంలో ప్రభుత్వానికి సమగ్రమైన ప్రణాళిక ఎందుకు లేదు? ఇది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం కాదా? కొరత ఉన్నందున వరంగల్లు, నల్గొండ జిల్లాల్లో రైతులు ఆందోళనలు చేస్తున్నారు. సాగర్ ఆయకట్టు కింద కూడా ఆందోళనలు చేస్తున్నారు. రైతులకు సకాలంలో ఎరువులను సరఫరా చేయడంలో వైఫల్యం చెందినందున వ్యవసాయ శాఖామంత్రిగారికి ఆ పదవిలో కొనసాగే

నైతిక హక్కు లేదు. అధికారంలో కొనసాగడానికి ఈ ప్రభుత్వానికి కూడా హక్కు లేదు. రాష్ట్రానికి అవసరమైన మొత్తంలో ఎరువులు ఎందుకు తీసుకరాలేకపోయారు? మంత్రి తన వైఫల్యాన్ని ఒప్పుకున్నారు కాబట్టి ఆయన వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : స్వల్ప వ్యవధి చర్చ ఈ అంశంపైననే ఉంటుంది. అది ఒక గంట తర్వాత మొదలవుతుంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ మీరు ఎందుకు ఎరువులను దిగుమతి చేసుకోకూడదు అన్నారు. మన ఎరువుల్లో ఎక్కువ భాగం దిగుమతి చేసుకుంటున్నాం. ముడిసరుకుల ధర దాదాపు 500 నుంచి 800 శాతం పెరిగింది. అందువలననే సబ్సిడీ గతంలో ఉన్న పదిహేను వేల కోట్ల రూపాయలనుంచి ఇప్పుడు లక్షా ఇరవై వేల కోట్ల రూపాయలకు సబ్సిడీ భారం భారత ప్రభుత్వంపై పడింది. కమ్యూనిస్టు మిత్రులు, టీఆర్ఎస్ మిత్రులు మాట్లాడారంటే అర్థం చేసుకోవచ్చు. కానీ బీజేపీవారు, తెలుగుదేశంవారు మాట్లాడేటప్పుడు కొంచెం జాగ్రత్తగా మాట్లాడితే మంచి.

( తెదేపా సభ్యులు శ్రీ పి.కేశవ్‌నుంచి అంతరాయం)

కేశవ్, ఎందుకమ్మా ఉలిక్కిపడతావు? 2002వ సంవత్సరంలో ముడిసరుకులు దిగుమతి చేసుకోవడంలో కొద్ది మొత్తంలో మాత్రమే ధర పెరిగింది. అప్పుడు కేంద్రంలో భాజపా వారు రాష్ట్రంలోని తెలుగుదేశంవారు చెట్టాపట్టాలు వేసుకుని తిరిగారు. ఆ కొద్ది మొత్తాన్ని కూడా ప్రభుత్వం భరించకుండా రైతులమీద వేశారు.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

ఎందుకయ్యా, ఉలికిపాటు? సత్యాన్ని, వాస్తవాన్ని మీరు జీర్ణించుకోలేరు. 2002లో చాలా స్వల్ప స్థాయిలో అనగా డెసిమల్ స్థాయిలో దిగమతి చేసుకొనే ముడిసరుకుల ధర పెరిగితే ఆనాడు అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం ఆ స్వల్ప భారం కూడా భరించకుండా దానిని మొత్తాన్ని రైతులమీద బదిలీచేశారు. అది వాస్తవం కాదా? మీరు చెప్పగలుగుతారా? దానికి మీ సమాధనం ఏమిటి?

MR.SPEAKER : Minister garu, On the present crisis.

SRI N.RAGHUVEERA REDDY : I understand. వారు వేసే ప్రశ్నలలో ప్రభుత్వాన్ని దోషిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఒక విషయం చెబుతాను. 2003-04లో ఒక బస్తా డీఏపీ మీద 210 రూపాయల సబ్సిడీ ఉంటే ఈరోజు ఆ సబ్సిడీ 2027 రూపాయలకు పెరిగింది. గతంలో ఒక బస్తామీద సబ్సిడీ రెండు వందల రూపాయలుంటే, ప్రస్తుతం అది రెండు వేల రూపాయలకు పెరిగింది. ఈ సబ్సిడీ మొత్తాన్ని భారత ప్రభుత్వం భరిస్తుందని మీద్వారా సభ దృష్టికి తీసుకవస్తున్నాను. ఎరువులన్నీ దిగుమతి చేసుకుంటున్నాం. కొంతమంది గౌరవసభ్యులు పంట విస్తీర్ణం గురించి అడిగారు. సాధారణ విస్తీర్ణంకంటె ఇంకా ఎక్కువ సాగు అయింది కానీ తగ్గలేదు. ఈరోజు సాగు విస్తీర్ణానికి అవసరమైనంత ఎరువులు ఇప్పటికే ఫీల్డ్‌లో ఉన్నాయి. అది కూడా వాస్తవం . ఇంకొక విషయం కూడా ఇపుడు చెప్పాలి. నోముల నర్సింహ్మయ్య గారు మాట్లాడుతూ ఎరువుల ఫ్యాక్టరీలు అన్నీ ఈ రాష్ట్రంలో మూతపడ్డాయన్న నిజాన్ని ఒప్పుకున్నారు. ఎన్డీయే, భాజపా కేంద్రంలో, రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడే ఈ రాష్ట్రంలో అన్ని

ఎరువుల ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. ఇపుడు వాటిని తెరిపించేందుకు మేం ప్రయత్నం చేస్తున్నాం. కామ్రేడ్, తప్పకుండా మూతపడ్డ ప్రతి ఒక్క ఫ్యాక్టరీని తెరిపిస్తాం, రాసి పెట్టుకో. అందులో మీకు అనుమానాలు అవసరంలేదు. ఈరోజు సభలో పదే పదే అడుగుతున్నారు. ఈరోజు ఎరువుల కొరత ఉందని దుష్ప్రచారం చేస్తున్నారు. ఎప్పుడైతే ఎరువుల కొరత ఉందని మరీ ముఖ్యంగా తెలుగుదేశం మిత్రులు, కొని మాధ్యమాల్లో విష ప్రచారం ఎక్కువ చేయడంతో రైతులు ఆందోళనలు చేస్తున్నారు. ఆ పాపానికి నూటికి నూరు శాతం తెలుగుదేశం పార్టీ వారే బాధ్యులని చెబుతున్నాను. ఎరువుల సరఫరా గురించి వారే వైరుధ్యమైన మాటలు చెప్పారు. టీఆర్ఎస్‌వారు మాట్లాడుతూ వారు వారి పార్లమెంట్ సభ్యులతో వెళ్లి రాంవిలాస్ పాశ్వాన్‌గారిని కలిశాం కాబట్టే ఎరువులు వచ్చాయని చెబుతున్నారు. సంతోషం, వారికి ధన్యవాదాలు. తెలుగుదేశం వారు గవర్నర్‌వద్దకు వెళ్లి కలిసి, ఎరువుల షార్టేజ్ ఉందని చెప్పాం కాబట్టే ఆరు ర్యాకుల ఎరువులు రాష్ట్రానికి వచ్చాయని చంద్రబాబునాయుడుగారు చెబుతున్నారు.
ఉ.9.20

రోజుకి 10 ర్యాకుల ఎరువులు ఈ రాష్ట్రానికి వస్తున్నవి. ఒక్క ఆగస్టు నెలలోనే 300 రేకుల ఎరువులు రాష్ట్రానికి వస్తున్నాయి. ఇంకా 35, 40 రేకులు రావాలి. అది కూడా 4, 5 రోజుల్లో వస్తుంది. నేను మనవి చేసేది ఒక్కటే, సప్లైస్‌లో అక్కడక్కడ కొంత ఇబ్బంది ఉంది. అది కొత్తేమీ కాదు. నేను కూడా 35, 40 సంవత్సరాలుగా ఎరువుల అంగడికి నేరుగా వెళ్లేవాణ్ణి. ఆ విధంగా వెళ్లినప్పుడు ఒక్కో రోజు నాకు కావలసిన వెరైటీ దొరకని పరిస్థితి ఉంది. పక్క ఊరికి వెళ్లి తీసుకు వచ్చిన పరిస్థితి కూడా ఉంది. అలాంటి చిన్న, చిన్న సమస్యలు ఉన్నాయి. దాన్ని కూడా అధిగమించడానికి కోఆపరేటివ్ సొసైటీల ద్వారా దాదాపు 45 శాతం మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించాము. ఒక్క విషయం మీకు మనవి చేసేదేమంటే, గౌరవ ముఖ్యమంత్రి గారు దాదాపు రు.500 కోట్లు మార్క్‌ఫెడ్‌కి వెసులుబాటు కల్పించి, వాళ్లు ముందు ప్రొక్యూర్ చేశారు కాబట్టి, I am going on record, ఇవాళ ఇతర రాష్ట్రాల కంటే చాలా రెట్లు మెరుగైన సరఫరా ఉంది. ఇతర రాష్ట్రాలలో పరిస్థితి చాలా భయంకరంగా ఉంది. అడ్వాన్సుగా మనం ప్రొక్యూర్ చేసుకొన్నాం. ఎక్కడన్నా ఒకచోట, రెండు చోట్ల ఇబ్బందులు ఉన్న చోట సార్ట్ అవుట్ చేస్తాం. ఏ ఒక్క రైతూ కూడా నాకు ఎరువు లేదు కాబట్టి నేను పంట పండించలేకపోయాను అని చెప్పే పరిస్థితి లేకుండా చేసే పూచి ఈ ప్రభుత్వానిదని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ప్రతిసారీ రాజీనామా అడుగుతున్నారు, పోయిన సంవత్సరం కూడా రాజీనామా అడిగారు. నాకేమీ అభ్యంతరం లేదు. మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు 136 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను పండించారు. మేము ఎరువులే సప్లై చేయకపోతే 197 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను గత సంవత్సరం రైతులు ఏ విధంగా పండించగలిగారు? అప్పుడు కూడా రాజీనామా అడిగారు. ఇప్పుడు నేను చెబుతున్నాను, 2008-09 సంవత్సరంలో 200 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను ఈ రాష్ట్రంలో పండిస్తాము, పండించి తీరతాము, మీరు రాసి పెట్టుకోండి. ఛాలెంజ్ కాదు, ఆత్మస్థైర్యం ఉంది. శవ రాజకీయాలు చేస్తారా? ఏ విధంగా చేస్తారండి? రైతులను ఇంకా ఎందుకు మీరు వేధిస్తారు? ఒక రైతు మూర్ఛ వచ్చి చనిపోతే, ఆ విషయం తీసుకొని మీరు ఇష్టమొచ్చినట్లు మాట్లాడతారా? దానికి ప్రభుత్వం కారణమంటారా? వీళ్లు రైతు వ్యతిరేకులు. చివరకు వర్షం కూడా రావద్దని వ్రతాలు చేస్తున్నారు.

MR.SPEAKER : Anyway, there is a discussion. Discussion anyway is listed for today. You can save it up all this for discussion later.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఇష్టమొచ్చినట్లు వాళ్లు ఎలిగేషన్స్ చేస్తే మేము ఇక్కడ మౌనంగా కూర్చోలేము. ఇది రైతుల ప్రభుత్వం. రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వం రైతు ప్రభుత్వం. మా పేటెంట్ రైట్ మాకు ఉంది. ఏ చిన్న సమస్య వచ్చినా కూడా we own it. We will solve it and we will resolve the issue.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ అవర్ అయిపోగానే the same subject is listed for full discussion. Fertilizers related matter ఇది. What I would advise the Members is if you can.... మీరు అడిగారు. Minister has replied. If you are not happy with that, one round I will continue, then after that I will close it. Any one Member from your side. Narendra Kumar garu, anything else you want to add?

శ్రీ డి.నరేంద్ర కుమార్ : సార్, నేను మంత్రి గారి నుండి ఆశించింది సమస్యను అర్ధం చేసుకొని తప్పు జరిగింది, మేము సరిదిద్దుతాము అనే మాట చెబుతారని మేము భావిస్తే, ఎంత నిస్సిగ్గుగా, ఎంత నిర్లజ్జగా ఆయన మాట్లాడుతున్నారంటే ఇంత కంటే దారుణమైనది ఇంకొకటి లేదు. మంత్రి గారిని నేను అడుగుతున్నాను, నేను చెప్పేదంతా ప్రతిదీ కూడా on record చెబుతున్నాను. అధికారికంగా మీ డిపార్టుమెంటు దగ్గర ఉన్న పేపర్లు చూసి చెబుతున్నాను. ఆయన చెబుతున్నారు బ్రహ్మాండంగా ఎరువులు ఉన్నాయని. కానీ మా జిల్లాకు సంబంధించి ఆగష్టు నెలలో 42500 మెట్రిక్ టన్నుల ఎరువులు, డిఏపీ గానీ, కాంప్లెక్స్ కానీ ఏవైనా ఎరువులు రావాలి. ఇప్పటి వరకు వచ్చింది 22543 మెట్రిక్ టన్నులు మాత్రమే. ఇది జిల్లా వ్యవసాయ శాఖ నిర్ధారించింది. దీన్ని మంత్రి గారు కాదంటారా అని నేను అడుగుతున్నాను. మంత్రి గారు బాగా బుకాయిస్తున్నారు. ఆయనేమి చెబుతున్నారంటే నార్మల్ ఏరియా కంటే ఏరియా పెరిగింది కాబట్టి ఎరువుల అవసరం పెరిగిందని. అంటే మీరు రైతులను వ్యవసాయం చేయొద్దంటారా? అయ్యా మేము ఎరువులను ఇవ్వలేము, వ్యవసాయం విస్తీర్ణం పెరిగింది మేము ఎరువులు ఇవ్వలేని నిస్సహాయ స్థితిలో ఉన్నాం కాబట్టి మీరు పంటలు వేయొద్దని చెప్పి మంత్రి గారు చెబుతారా అని నేను అడుగుతున్నాను.

మంత్రి గారు ఎంతో చక్కగా అబద్ధాలు చెబుతున్నారు. ఆయన గత సంవత్సరం 197 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలని పండించారని చెబుతున్నారు. ఇది 2007-08 సంవత్సరం మీ యొక్క అగ్రికల్చర్ ప్రొడక్టివిటీకి సంబంధించిన నివేదిక. దీనిలో ఫుడ్ గ్రెయిన్స్ ప్రొడక్షన్ 179.97 లక్షలు. అంటే మంత్రి గారు సభను ఏ విధంగా మిస్‌లీడ్ చేస్తున్నారు? తెలుగుదేశం హయాంలో 130 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యం వచ్చింది, మాకు 197 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యం వచ్చిందని మంత్రి గారు చెబుతున్నారు. మీ యొక్క ప్రభుత్వం రికార్డులను తెప్పించుకోండి, ముఖ్యమంత్రి గారు కూడా ఉన్నారు. మీరు జలయజ్ఞం క్రింద ఖర్చు పెట్టిన రు.30000 కోట్లు ఖర్చు పెట్టకుండా......... కరువు ఉన్నా ఎటువంటి పరిస్థితులు ఎదురైనా 2000-01 లో మా ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు గారు ఉన్నప్పుడు 160.84 లక్షల మెట్రిక్ టన్నులు మేము సాధించాం. మీరు గత సంవత్సరం సాధించింది మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 7 సంవత్సరాల క్రితమే సాధించాం. వ్యవసాయ శాఖా మంత్రి గారూ, మీరు ఊరికే జబ్బలు చరచుకొని రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేయవద్దు. వాస్తవాలను మరుగున పరచవద్దు. ఇప్పటికైనా మంత్రి గారికి ఇంకొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను, దయచేసి చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నాను. రైతు ప్రభుత్వం అని చెబుతున్నారు, రైతులే మా ఊపిరి అని చెబుతున్నారు. రైతుల ఎజెండానే మా ఎజెండా అని ముఖ్యమంత్రి గారు గానీ, మంత్రులు గానీ, నాయకులు గానీ చెబుతున్నారు. అటువంటి పరిస్థితుల్లో రైతులు ఇవాళ ఎరువుల

కోసం గంటల తరబడి, రోజుల తరబడి క్యూలో నిలబడాల్సిన పరిస్థితి వస్తే కళ్లుండి చూడలేని పరిస్థితిలో మీరు ఉండి, వాస్తవాలను మరుగున పెట్టి రైతులను మభ్యపెట్టి చేసే ప్రయత్నం మంచిది కాదు. నేను మళ్లీ, మళ్లీ విజ్ఞప్తి చేస్తున్నాను వాస్తవాలను గమనించండి.

రఘువీరారెడ్డి గారు ఈ మధ్య ఒక మాట అన్నారు. రైతులు అవసరానికి మించి ఎరువులను కొనుక్కుంటున్నారని చెప్పారు. నేను ఈ మధ్య టీవీలో చూశాను. ఒక రైతు అన్నాడు, నేను అన్న మాటలు కాదు, రఘువీరారెడ్డి గారు, వ్యవసాయ శాఖా మంత్రి గారు అన్నం తింటున్నారా, ఇంకేమన్నా తింటున్నారా? మేము ఆ ఎరువులు తీసుకు వెళ్లి ఎక్కడ పెట్టుకుంటాం. అవసరానికి మించి ఎరువులను తీసుకు వెళ్లి ఇంట్లో పెట్టుకొని ఏమి చేసుకుంటాం అని అన్నాడు. ఆ సీడీ మంత్రి గారికి పంపిస్తాను. వాస్తవాలను మరుగున పెట్టి, రైతుల అవసరాలను పణంగా పెట్టి మేము రాజకీయం చేయడం లేదు. ఉన్న వాస్తవాలను మేము ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తుంటే కనీసం ఆయన స్పందన........... ఇందాక చెప్పారు గవర్నర్ గారి గురించి. గవర్నర్ గారు స్పందించిన విధంగా ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి గనుక కనీసం పది శాతం స్పందించి ఉంటే రైతులకు ఈ కష్టాలు ఉండేవి కాదు. కాబట్టి మేము రాజకీయం కోసం మాట్లాడడం లేదు. వాస్తవ పరిస్థితులను మీ దృష్టికి తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాం.

MR.SPEAKER : You have made your point clear. Narasimhaiah garu, anything else?. It is already 9.30 a.m. now. Without any repetition, would you like to add anything?

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను మంత్రిగారిని చాలా కేటగారికల్‌గా తమరి ద్వారా అడిగాను. వారేమో వివరంగా, స్పష్టంగా అడిగిన దానికి చెప్పకుండా, దబాయింపులు తప్ప అడిగిన దానికి మాత్రం చెప్పలేదు. నేను మరొకసారి తమరి ద్వారా స్పష్టంగా చెప్పేది ఏమంటే, ఎకనామిక్ సర్వే పేజీ నెం.26 తీసి చూస్తే యూరియా consumption 2007 లో 12.14 మెట్రిక్ టన్నులు ఉంటే ఈసారి 13.50 మెట్రిక్ టన్నులు అవసరమని తమరు రాశారు. మీరు ఇచ్చిన దాంట్లో ఎంత ఉందో చూసుకోండి. గణాంకాలను విస్మరించి నిస్సిగ్గుగా మాట్లాడటం వలన అవాస్తవాలు, వాస్తవాలు కావు. ఇప్పుడున్న పరిస్థితులలో రైతు అల్లాడుతున్నాడు. కాంప్లెక్స్ ఎరువులు దొరకడం లేదు. దాన్ని ఎలా సార్ట్ అవుట్ చేద్దాము? గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తోటి మీరు అడిగితే 14 రేకులు లేదా 20 రేకులు రావచ్చు. గుడ్డోడికి కావలసింది రెండు కళ్లు. రైతుకు ఎరువులు కావాలి. ఆ ఎరువులు ఇవ్వకుండా అవాస్తవాలు చెబితే ఎలా?
ఉ. 9.30

మిస్టర్ స్పీకర్ : ఇదే అంశం ఈ రోజు చర్చకు వుంది. క్వశ్చన్ అవర్ అయిన వెంటనే ఫెర్టిలైజర్స్ పైన చర్చ వుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : గౌరవ మంత్రి గారు నిండు సభలో అన్ని అసత్యాలు మాట్లాడటం న్యాయమా సార్ అది? శవ రాజకీయాలు చేసిందెవరు? మనం ఏ రాజకీయాలు చేసినాం? రైతుల ఆత్మహత్యల మీద ఘోషించినాము కదా, రైతు రాజ్యం మా లక్ష్యమని అన్నాం కదా? రైతు ఈ రోజు అల్లాడుతుంటే, తొక్కిసలాటలో చస్తుంటే, మీరు ఏ కరువు లేదనిచెబితే ఇంతకంటే దుర్మార్గం మరొకటి లేదు సార్. అనేక రకాలుగా రైతులను వంచిస్తున్నారు, హింసిస్తున్నారు, మళ్లీ అన్ని రకాలుగా మేమే గొప్పవాళ్లమని

చెప్పుకుంటున్నారు. ఇది ఇంతకంటే 'దొంగే.... దొంగా, దొంగా' అని పారిపోయినట్లుగా, రైతులకు ఎరువులు సప్లై చేయలేకపోయిన ఈ ప్రభుత్వం, అనవసరంగా తప్పుడు నిందలు వేసి, కొరత లేదని చెబితే ఇంతకంటే దుర్మార్గం లేదు సార్. వాస్తవిక విషయాలు గణాంకాలతో చెప్పమని మినిస్టరు గారిని కోరుతున్నాము.

MR. SPEAKER : Now, Minsiter garu, on the shortage anything else would you like to add now? That is enough now. ఇప్పుడు మళ్లీ వస్తుంది.

శ్రీ ఈటెల రాజేందర్ : ఇంతకంటే గొప్ప ఇస్యూ ఏముంది సార్?

(శ్రీ చాఢావెంకటరెడ్డి గారి నుంచి అభ్యంతరాలు )

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు రాజేందర్ గారూ, వెంకట్ రెడ్డి గారూ... మీరందరూ కూడా షార్టేజెస్ కొనసాగుతున్నాయని చెప్పారు. దానిపైన ఇప్పుడు మళ్లీ డిస్కషన్ వుంది. ఇదే సబ్జెక్టు మళ్లీ చర్చకు వుంది. ఇంకొక అరగంట సమయంలో మళ్లీ.... same subject is coming again and again. క్వశ్చన్ అవర్ పూర్తి కాగానే మీరు మళ్లా మాట్లాడుదురు. I am asking the Minister. Anything would you like to add?

శ్రీ చాఢా వెంకట్‌రెడ్డి : సమాధానం రాలేదు సార్.

చెబుతారు.. అందుకే అడిగాను కదా... Yes, Minister for Agriculture, anything you would like to add?

(ప్రతిపక్ష పార్టీల గౌరవ సభ్యులు శ్రీ డి. నరేంద్రకుమార్, శ్రీ చాఢా వెంకట్‌రెడ్డి మరియు శ్రీ ఈటెల రాజేందర్ గార్ల నుంచి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నరేందర్ గారూ... మీరు కూర్చోండి. Let him first reply now.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : మీరు ఇచ్చిన లెక్కల ప్రకారమే ప్రొడక్షన్ 2007-2008లో 179 లక్షల మెట్రిక్ టన్నులు వుంటుందంటున్నారు, మరి 197 లక్షల మెట్రిక్ టన్నులు ఏవిధంగా సాధించినారు అని? మేము లక్ష్యం 179 లక్షల మెట్రిక్ టన్నులు పెట్టుకున్నా, 197 లక్షల మెట్రిక్ టన్నులు సాధించడం మీకేమన్నా కడుపుమంటనా? మేము 179 లక్షల మెట్రిక్ టన్నులు సాధిద్దామనుకున్నాం, 197 లక్షల మెట్రిక్ టన్నులు సాధించాం, దీన్ని మీరు హర్షించలేరు. పోయినసారి కూడా మేము ఎరువులు ఇవ్వలేకపోతే దీన్ని ఏవిధంగా సాధించామని ఇతను అంటున్నాడు అధ్యక్షా. 2000 లో, 160 లక్షల మెట్రిక్ టన్నులు... మీ 9 ఏళ్లలో అదొక్క బెస్ట్ ఇయర్. కానీ మేము... 163, 167, 168, 196 ఈ విధంగా మా రికార్డు మేమే బద్దలు కొట్టుకున్నాం అధ్యక్షా. మేము ప్రభుత్వంలోకి వచ్చిన ఏడున, ఈ భారతదేశంలో మా ఉత్పత్తి 6 వస్థానంలో వుండింది. అటువంటిది గత సంవత్సరం మూడవ స్థానానికి తీసుకురాగలిగినాం, వచ్చే ఒక టి, రెండు సంవత్సరాల్లో మొదటి స్థానంలోకి తీసుకురాబోతున్నాం, మీకేమన్నా కడుపుమంటనా? ఎందుకయ్యా మీకు బాధ? అధ్యక్షా, అతను ఏవిధంగా తప్పుదోవ......

MR.SPEAKER : Minister garu, he has pointed out specifically that in Guntur, there is some shortage అని చెప్పారు. Anything on that?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అవును చెబుతున్నాను అధ్యక్షా. వాళ్ల అభిప్రాయాల్ని మా నాలుక మీద పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. విస్తీర్ణం పెరిగింది కాబట్టి ఇవ్వలేకుండాపోయామని అన్నామని అన్నారు. నోముల నర్సింహయ్య గారు అన్నారు–కనీస విస్తీర్ణం కూడా సాగు కాలేదు అన్నారు. అది కరెక్టు కాదు. విస్తీర్ణం ఎంత పెరిగినా, ఇంకా ఎక్కువ ఇస్తాం. తప్పకుండా అవసరమున్నంత ఎరువులు ఇస్తాం. గుంటూరు గురించి చెప్పారు. ఈనాటికి 24,538 మెట్రిక్ టన్నులు డిఏపి అవసరం. అందులో, 19,997 మెట్రిక్ టన్నులు సరఫరా చేసాము. కాంప్లెక్స్ ఎరువులు 47,469 మెట్రిక్ టన్నులు అవసరం కాగా, ఇప్పటికే 39,346 మెట్రిక్ టన్నులు సరఫరా చేసాం. మిగిలినటువంటివి కూడా మరో నాలుగైదు రోజులు రేక్స్ మూమెంట్ కూడా వుంది.. గుంటూరుకు నాలుగు రేకుల కాంప్లెక్సు ఎరువులు, డిఏపి ఎరువులు పంపడానికి సిద్ధంగా వున్నాయి. మిగిలినటువంటి ఎరువులు కూడా సరైనటువంటి సమయంలో, అవసరమున్నటువంటి ఎరువులు రైతులకు ఇవ్వడం తప్పకుండా జరుగుతుందని గౌరవసభ్యులకు హామీ ఇస్తున్నాను.

(తెలుగుదేశం మరియు వామపక్షాల గౌరవ సభ్యుల నుంచి అంతరాయం )

MR. SPEAKER : Yes, Question No. 9563, Minister for Forests and Enviornment.

(ఇంటరప్షన్)

ఇప్పుడు దీనిపైన క్వశ్చన్ అవర్ అయినవెంటనే చర్చ వుంది. క్వశ్చన్ అవర్ అయిన వెంటనే ఇదే సబ్జెక్టుపైన చర్చ వుంది. Kindly avail that time. Immediately after question hour, క్వశ్చన్ అవర్ అయిపోగానే, immediately farmers issue, related to fertilisers. Yes, Chandrababu Naidu garu....

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, మినిస్టరు గారి వ్యవహారం చూస్తే మేమందరమేదో లేని సమస్యను సృష్టిస్తున్నట్లు ఆయన మట్లాడుతున్నారు. ఇది కరెక్టు కాదు. ఇంకొక పక్క ఇర్రిలవెంట్ క్వశ్చన్స్ అన్నీ ఆయన ఆన్సర్ చేస్తున్నారు తప్ప, అసలు సమస్య మీద ఆయన ఆన్సర్ చేసే పరిస్థితి లేదు. ప్రతి ఒక్కసారి నేను చూస్తున్నాను సార్. ఆయన చెబుతున్నాడు, 197 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేసామంటున్నారు, ప్రొడక్షన్ వచ్చింది. మరి ధరలెందుకు పెరిగాయి? దానికి సమాధానం చెప్పరా? ఎందుకు కడుపుమంట వచ్చిందండీ? ఇవన్నీ వదిలిపెట్టండి మీరు. మీ లెక్కలే మేము చూపించాము. ఇదే అసెంబ్లీలో తప్పుడు లెక్కలు చూపించారు. మీ ఫిగర్సే కాకిలెక్కలు చూపించారని చూపించాము. మీరు చెబుతున్నారు 80 లక్షల ఇళ్లు కట్టామని, పోదాంరండి ఎక్కడ కట్టారో చూపిద్దురు మీరు. వూరికే కాకిలెక్కలు వద్దు....

(అధికార పక్ష సభ్యుల నుండి అభ్యంతరాలు )

వినండి. కాకిలెక్కలు వద్దు. వాస్తవానికి రండి. 19 వ తేదీ నుంచి అధ్యక్షా, రెండు నెలల నుంచి రైతులు రాష్ట్రమంతా ఆందోళన చేస్తున్నారు, రోడ్డు మీదకొచ్చారు. నేను ఒక ఊరికి పోతే అధ్యక్షా, ఆడవాళ్లు అందరూ క్యూలో నిలబడుతున్నారు. ఇంకొకపక్క చూస్తే ఆడవాళ్లు క్యూలో నిలబడటం, లాఠీఛార్జీ చేయడం, చేతులు విరిగిపోవడం, అదేమాదిరిగా స్పృహ తప్పి పడిపోవడం జరిగింది. మామూలుగా కూడా కాదు అధ్యక్షా, వారం పది రోజులు తిరిగితే, మీరు పర్మిట్స్ పెట్టారు. ఆ పర్మిట్స్ కూడా మీరు చూస్తే, పోలీసు స్టేషన్‌లో పెట్టి అందించారు. పర్మిట్లు పెడితే వారం రోజులు తిరిగారు. పది బస్తాలు కావాలంటే ఒక బస్తా ఇస్తారు. మీరు

ఒక్కటి గుర్తు పెట్టుకోవాలి సార్. తప్పుడు కేసులు పెట్టారు. నాకు చాలామంది రైతులు చెప్పారు. సార్, రైతులం ఎరువుల కోసం పోతే లాఠీఛార్జీ చేసి మా మీద తప్పుడు కేసులు పెట్టారు. రాత్రింబగళ్లు ....

(ఒక్క కేసు చెప్పమనండి సార్ అంటూ, గౌరవ వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎన్. రఘువీరారెడ్డి గారి నుంచి తీవ్ర అభ్యంతరాలు )

నేను ఇన్ఫర్మేషన్ ఇస్తాను.. Yes, I am challenging. నేను ఛాలెంజ్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః చంద్రబాబునాయుడు గారూ... మీరు పూర్తి చేయండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా... ఈ మంత్రికి...

(చేతగాని ప్రభుత్వం సార్, అంటూ తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు డా. నాగం జనార్థనరెడ్డి గారు అనసాగారు)

MR. SPEAKER : Minister garu... let him complete now. చంద్రబాబు నాయుడు గారూ.. పూర్తి చేయండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, ఏ రైతు కూడా ఎరువుల కోసం తప్పులు చెప్పరు. నేను చెప్పిన దాంట్లో చూస్తే, ఈ రోజు గౌరు పుల్లారెడ్డి అనే రైతు, కడప జిల్లా రాజుపాలెంలో ఎరువులు ఇవ్వాలని నిలదీస్తే తప్పుడు కేసు పెట్టారు. నేనేం మాట్లాడటం లేదు, పేరు చెబుతున్నాను. పోదాంరండి...

(' మీ ఇష్టం వచ్చినట్లు మీరు చెబుతున్నారు' అంటూ గౌరవ వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎన్. రఘువీరారెడ్డి గారి నుంచి తీవ్ర అభ్యంతరాలు )

నేను పేరు చెబుతున్నానండీ. గౌరు పుల్లారెడ్డి, 80 సంవత్సరాల వయస్సు, కడప జిల్లా రాజుపాలెం మండలంలో ఎరువులు కావాలని అడిగితే తప్పుడు కేసులు పెట్టారు. నేను పేరు చెబుతున్నాను. అదేవిధంగా, హుజూరాబాద్‌లో అయితే ఎస్సై కొడుతూ వుంటే, కాళ్లు పట్టుకుని, నాకు ఒక బస్తా ఎరువు ఇప్పించమని అడిగే దీనావస్థలో రైతులు వుంటే, దానికేం సమాధానం చెబుతారు? ఇంకొకపక్క ఈ రోజు వరంగల్‌లో గూడూరుకు చెందిన కవిత అయితే.... తొక్కిసలాటలో కాళ్లు విరిగాయి, చాలామందికి అధ్యక్షా, ఒక్క వ్యక్తికి కాదు. స్టేషన్ ఘనపూర్ మా శ్రీహరి గారూ.. వాళ్లందరూ వెళ్లారు... ఉప్పలయ్య అనే రైతు చాలా దారుణంగా క్యూలో నిలబడి ఆయన అక్కడికక్కడే చనిపోతే, మంత్రి గారూ.... మీరు కొంచెమైనా ఆలోచన లేకుండా, ఆయనేదో మూర్ఛ రోగంతో చనిపోయారని మీరు మాట్లాడితే ఏ విధంగా మీరు సమర్థించుకుంటారండీ? ఏమైనా మీకు కమిట్‌మెంట్ వుందా? ఎట్లా చేస్తారో నాకు అర్థం కాలేదు. ముగ్గురు రైతులు అధ్యక్షా. ఈయన మాట్లాడుతున్నారు. కరీంనగర్ మేడిపల్లిలో జుంగర్తి గంగాధర్ అనే ఆయన గుండెపోటుతో అక్కడికక్కడే మరణించాడు. ఇంకొకపక్క, బొద్దున్న లింగయ్య అనే వ్యక్తి, ఎరువుల కోసం నిరీక్షించి, నిరీక్షించి, ఇంటికిపోయాక ప్రాణాలు కోల్పోయారు. ఒక్కరు కాదు అధ్యక్షా.. నేను అడుగుతున్నాను సార్, ఈ రోజు ఇన్ని జరిగితే... రోశయ్య గారు మాట్లాడతారు–ఎరువుల కొరత ప్రతిపక్షాల సృష్టి అని. ఎట్లండీ ఇవన్నీ. మా సృష్టా ఇది? మీ చేతగాని తనంతో ఎరువులు ఇప్పించలేక, ముందస్తు ప్రణాళిక లేకుండా ఈ రోజు రాష్ట్రంలో వ్యవసాయం చేసుకోవాల్సిన రైతులు రోడ్డు మీదున్నారు. నేను రాయదుర్గం పోతే, ఒక రైతు మాకు చెప్పాడు, ఎరువులు

దొరకడం లేదు, రాత్రంతా డిపో దగ్గరపోయి కూర్చున్నాం, పోలీసులు వచ్చి లాఠీఛార్జీ చేసి మమ్మల్ని పంపించారు, ఎరువుల కోసం పోతే ఈ ప్రభుత్వం తంతున్నారని కూడా చెప్పడం జరిగింది....

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారు మీరు కొన్ని క్వోట్ చేసారు. Is there anything else you would like to ask the Government? ప్రభుత్వాన్ని ఏమైనా అడిగేదుంటే అడగండి?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అందుకనే అధ్యక్షా, నేను మిమ్మల్ని కోరుతున్నాను.
ఉ.9.40

శ్రీ నారా చంద్రబాబునాయుడు: ఈ రోజు ఈ ప్రభుత్వంలో ఒక్కొక్కరు ఒక్కొక స్టేట్‌మెంట్ ఇచ్చి గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. రైతులను దోషులుగా మాట్లాడుతున్నారు. రైతులకు ఎరువులు అవసరం కాదా అధ్యక్షా, అవి తిండా. వాటితో వండుకుంటారా? దాచుకుంటారా? ఎరువులు ఎవ్వరూ దాచుకోరు. ఎందుకంటే తెలివివున్న వారెవ్వరు ఎరువులు ఇంట్లో పెట్టుకోరు. వ్యవసాయానికి ఎంత అవసరమో అంతవరకే కొనుక్కొంటారు. ఇది స్టాకు పెట్టే వస్తువు కూడా కాదు. ఇంకొక ప్రక్క ఇదే మంత్రి గారు 2008 సంవత్సరంలో ఎరువుల కొరతే లేదని మాట్లాడారు. మరొక ప్రక్క రాష్ట్రంలో అసలు ఎరువుల కొరతే లేదు, ఎరువుల కొరతకు కారణం రైతులే అని, అవసరానికి మించి ఎరువులు కొనుగోలు చేసి నిల్వ చేస్తున్న ధనిక రైతులే దీనికి కారణమని మాట్లాడారు. మరొక సారి ఎరువుల సమస్యకు రైల్వేలే కారణమని మాట్లాడారు. రైల్వేలే కారణమైతే మీ మంత్రి గారున్నారు. కేంద్రములో మీ ప్రభుత్వం వున్నది. మీరేమి చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. ఇంకొక ప్రక్క , ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ రసాయనిక ఎరువులకు కొరతే లేదన్నారు. మరొక రోజు మాట్లాడుతూ ఎరువుల కొరత వున్నది, మేము చూస్తున్నాం అంటూ వారే అన్నారు. నేను ఏమంటున్నాను అంటే ఈ విధంగా మంత్రిగారు మరొకసారి 31-07-2008 న మాట్లాడుతూ ఎరువులు కొరత మూడు జిల్లాలో ఖమ్మం, వరంగల్, కరీంనగర్లలో మాత్రమే వున్నదంటూ, రైల్వే వేగన్స్ అందుబాటులో లేకపోవడం వలన ఈ కొరత వచ్చిందని అన్నారు. మరొక ప్రక్క కేంద్ర మంత్రి పాశ్వాన్ గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంత ఎరువులు కావాలంటే అంత ఎరువులు ఇచ్చాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే ఎరువులను సకాలంలో డిస్ట్రిబ్యూట్ చేయలేకపోయిందని మాట్లాడుతున్నారు. మీకు కనపడలేదా, తాడేపల్లిలో, విజయవాడలో 91132 బస్తాలు 4556 మెట్రిక్ టన్నులు ఎరువులు పెట్టుకుని వుంటే మా ఎం.ఎల్.ఏ పోయి బయటకు తీసుకువచ్చేవరకు మీ డిపార్టుమెంట్ ఏమి చేస్తున్నదో సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. చాలా దారుణంగా వుంది పరిస్థితి. అధ్యక్షా, దీని మీద short discussion వుందని అంటున్నారు. షార్ట్ డిస్కషన్‌లో చాలా లార్జర్‌గా ఇస్యూలు అడిగాం. ఈ రోజు రైతులందరూ రోడ్ల మీద వున్నారు. ముఖ్యమంత్రి గారు కాని, మంత్రులు కాని, ఆయన కాని ఏ మండాలాన్ని అయినా ఐడెంటిఫై చేసి మమ్ములను రమ్మంటే అక్కడికి మేం వస్తాం. రైతులందరినీ పిలుద్దాం. రైతులు కనుక ఎరువులు దొరికాయంటే, కొరత లేదంటే మేము ఒక్క మాట కూడా మాట్లాడం. అవసరమైతే మీ ద్వారా ఈ ప్రభుత్వానికి క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా వున్నాం.

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి హర్షధ్వానాలు )

అనవసరంగా విషయాన్ని డీవియేట్ చేయవద్దు. లేని కొరతను మేము సృష్టిస్తున్నాం అంటున్నారు. కాదు. పత్రికలమీద పడతారు. ప్రతిపక్షాల మీద పడతారు. ఇది మంచి పద్ధతి కాదు రఘువీరా రెడ్డి గారూ,

ముఖ్యమంత్రి గారూ. మా డిమాండ్ ఒక్కటే . ప్రజలంతా, రైతులంతా ఈ రోజు అసెంబ్లీలో ఎరువుల గురించి చర్చ వస్తుంది, చర్చ జరిగిన తరువాత మా జీవితాలలో కొంత వరకైనా మేలు జరుగుతుందని, ఎరువులు దొరుకుతాయని ఎదురు చూస్తూ ఆశిస్తున్నారు. కాబట్టి తప్పకుండా ఒక నిర్దిష్టమైన ఆలోచన చేయండి. ఎంత డిమాండ్ వుందో చెప్పండి. డిమాండ్‌ను కూడా తక్కువ చేసి చూపిస్తున్నారు. మరొక ప్రక్క కేంద్రప్రభుత్వం నుండి ఎరువులు బాగా పొందినట్లు మాట్లాడుతున్నారు. మీ అనాలోచిత నిర్ణయాల వల్ల పూర్తిగా ఎరువులను ఉత్పత్తి చేయలేకపోయారు. మీ ప్రభుత్వం కాని, కేంద్ర ప్రభుత్వం కాని సరైన సమయంలో ఆర్డర్ ఇవ్వలేకపోయారు. సరైన సమయంలో తగినంత ఉత్పత్తి లేకుండా పోయింది. పూర్తిగా విఫలమయ్యారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్దిష్టమైన విధానంతో ముందుకు వస్తే, ఎరువులు ఎంత కావాలి, ఎంత ఇస్తున్నారనే విషయాలను, అవసరమైతే మేము మీ దృష్టికి తీసుకురమ్మంటే మళ్ళీ తీసుకువస్తాం . వారం రోజులు అసెంబ్లీ వుంది. వూరికే ఎదురు దాడులు చేయవద్దు. రైతులను ఆదుకుందాం. రైతులను ఆదుకోవడం కోసం ఏమి చేయాలో ఆలోచించాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ఇది క్వశ్చన్ అవర్. Let him reply first. రాజేంద్రర్‌గారూ, వెంకటరెడ్డి గారూ, నరేంద్ర గారూ,, శశిధర్ రెడ్డిగారూ మీరంతా షార్టేజస్ గురించి అడిగారు, అడగాలనుకుంటున్నారు. క్వశ్చన్ అవర్‌లో ఒక సప్లమెంటరీనో, రెండు సప్లమెంటరీలో వుంటాయి. ఇప్పటికే ఒక గంట అయిపోయింది. మరల అరగంట తరువాత ఇదే అంశంపైన రెండున్నర గంటలు చర్చ వుంటుంది. Let him reply now. The whole aspect can be taken up. మళ్ళీ చర్చకు వస్తుంది కదా. మళ్లీ రిపిటిషన్ ఎందుకు. If you want anything specific, yes. మినిస్టర్ గారు ఒక్క నిమిషం కూర్చోండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, మేము చాలా స్పెసిఫిక్‌గా అడిగాం. మేము చెప్పింది ఏమిటంటే వరంగల్‌లో, కరీంనగర్‌లో, ఆదిలాబాద్‌లో రైతులు చనిపోయింది వాస్తవం కాదా? అలాగే రైతుల మీద లాఠీ చార్జీ చేసింది నిజం కాదా? కాల్పులు జరపలేదా? అలాగే ఈ రోజు మన రాష్ట్రానికి రావలసినంత ఎరువులు వచ్చాయా? జూన్, జులై, ఆగస్టు మాసాలలో ఎంతెంత ఎరువులు వచ్చాయి? మన లక్ష్యం ఏమిటి? దీనికి మంత్రిగారు సరైన సమాధానం చెప్పకుండా తప్పుదోవ పట్టిస్తూ అసలు ఎరువుల కొరతే లేదంటే ఎట్లా? కొరత లేకపోతే మొన్న విజయవాడలో ఆందోళన జరిగింది. ఇప్పుడు కూడా, ఈ రోజు కరీంనగర్‌లో, ప్రతి చోట ఎరువుల గురించి ఆందోళనలు జరుగుతూనే వున్నాయి. రైతులు ఆత్మహత్యలు పాలవుతూ వుంటే లేక చనిపోతూ వుంటే దానిని పట్టించుకోక పోతే ఎట్లా? దానికి సంబంధించిన సమాధానం రాలేదు. మన రాష్ట్రానికి కేటాయించిన కంపెనీలలో స్పిక్ కంపెనీ అయితే ఒక్క టన్ను ఎరువును కూడా సరఫరా చేయలేదు. అలాగే ఫాక్ట్ కంపెనీ అయితే 50% మాత్రమే సప్లయ్ చేసింది. ఏమి చేస్తున్నట్లు ఈ ప్రభుత్వం? ఆల్టర్‌నేటివ్ గురించి ఏమైనా ఆలోచించారా? వ్యవసాయశాఖ మంత్రి యొక్క నిర్లక్ష్యం లేదా అశ్రద్ధ వలన దీనిని పట్టించుకున్న పాపానపోలేదన్నది నేను అడుగుతున్నాను. ఇప్పుడు కూడా అడగనీయకపోతే ఎట్లా?

శ్రీ ఇ.రాజేందర్ : అధ్యక్షా, మంత్రిగారు ఒక తప్పుడు మాట మాట్లాడినారు. రాష్ట్రంలో ఏ రైతయినా ఎరువులు దొరకక పంట సేద్యం చేయకుండా వున్నారా? వేలాది మంది రైతులు ఎరువులు దొరకక పోవడం వలననాట్లు వేసికొని అట్లానే వున్నారు. రెండవది మేమంతా రాజకీయం మాట్లాడుతున్నామని అంటున్నారు. ఈ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఒక ఇష్యూ మీద పాలకపక్షానికి సంబంధించిన ఎం.ఎల్.ఏలు స్వయంగా రోడ్ల మీదకి వచ్చి బైఠాయించిన సందర్భాన్ని మంత్రిగారు కాదనగలరా? మూడవది, ముఖ్యమంత్రిగారు స్వయంగా

ఎప్పుడైతే ఇంటర్‌ఫియర్రై సమస్యను డిసాల్వ్ చేయాలనే ప్రయత్నంలో జిల్లాల వారీగా కలెక్టర్ల నాయకత్వంలో ఎం.ఎల్.ఏలను. ప్రజాప్రతినిధులను కూర్చోపెట్టుకుని కమిటీలు వేస్తే పోలీస్ స్టేషన్లలో ఎరువులను పంచడం మంచిగా లేదని మేము ప్రశ్నించడం జరిగింది. మేడారం నియోజక వర్గం రామగుండంలో స్వయంగా సీఐ గారు రైతులను కాల్చుమని చెప్పి తుపాకి ఎక్కు పెడితే అక్కడ వున్న ఎం.ఎల్.ఏ గారు ఇదేమి న్యాయమని ప్రశ్నిస్తే ఏమి చేసుకుంటారో చేసుకోపొండని అన్నారనే వార్త తరువాత రోజు పేపర్లలో కూడా వచ్చింది. ఇంత అవమానం జరుగుతూ వుంటే, అనేకమంది ఎం.పి.టి.సీలు, సర్పంచ్‌లు నీళ్ళ టాంకులు ఎక్కి ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రయత్నం చేస్తుంటే కూడా ఇంత సీరియస్ విషయాన్ని మంత్రి గారు రెండు మాటలలో చెప్పడం అనేది దురదృష్టకరమైనది. ఇప్పుడైనా బేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పాలి. రాబోయే కాలంలో రైతాంగానికి ఎరువులు అందిస్తామని సమాధానం చెప్పాలి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, వాళ్ళకు నేను రాజీనామా చేయాలి. క్షమాపణ చెప్పాలి. వారు రాజకీయ లబ్ది పొందాలి. సమస్య పరిష్కారం అక్కరలేదు. నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. పోయిన ఖరీఫ్ లో 27 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను సరఫరా చేస్తే ఈ సంవత్సరం 32 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను సరఫరా చేస్తున్నాం. ఇప్పటికే 21 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను సరఫరా చేశాము. ఇప్పటికే చేసి వున్నాం. ప్రతిపక్ష నాయకులు ఎంత స్వీట్‌గా మాట్లాడుతున్నారంటే ఈ కొరత వాళ్ళు అధికారంలో వున్నప్పుడు ఎందుకు లేకుండా పోయింది?

శ్రీ నాగం జనార్ధన రెడ్డి : అప్పుడు ఎరువుల కొరత లేదు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: You are rilght Janardhan Reddy garu.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ, అడ్రస్ ది చైర్.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: ఎరువుల అవసరమే రాలేదు అప్పుడు. ఎరువుల అవసరం రాలేదు ఆ రోజు. వర్షాలు బాగా వచ్చి సుభిక్షంగా వుంటే, వచ్చిన ఎరువులు కూడా వినియోగించుకోకుండా సంవత్సరం, రెండు సంవత్సరాలు అట్లానే మూలన పడివున్నటువంటి గొప్ప పరిపాలన వాళ్ళది . ఎరువుల షార్టేజ్ వుందని నేను అన్నానా? ఏమి మాట్లాడుతున్నారు?

MR.SPEAKER: Let us complete. Do you have anything to add?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: వాళ్ళ మంట ఒక్కటే అధ్యక్షా, వాళ్ళ హయాంలో వర్షాలు లేవు. ఈ రోజు వర్షాలు వస్తుంటే కడుపు మంట. వాళ్ళు జీర్ణించుకోలేరు. We are very happy. ఈ రోజు ఊరిలో వర్షం వచ్చిందని ఉదయం లేస్తూనే ఫోను. ఈ రోజు అన్ని చోట్లా వర్షాలు బాగా పడుతున్నాయి. డిమాండ్ పెరుగుతూ వుంది. ఎరువులు తప్పకుండా ఇస్తాం.

ఉ. 9.50

ఈ రోజు వాళ్లు 179 లక్షల మెట్రిక్ టన్నులు, 197 లక్షల మెట్రిక్ టన్నులు పండలేదని అంటున్నారు. Do you stand by your words? Do you stand for that? ధరలు

పెరుగుతున్నాయంటున్నారు.అధ్యక్షా, ధరలు పెరగడమనేది ఇంటర్నేషనల్ ఫెనామినా. రైతు ఫిట్స్, హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోతే దానిని మీరు ఎరువులు దొరకక చనిపోయినట్లుగా లింకు పెట్టి శవరాజకీయం చేస్తున్నారు. మీకు ★★ *రైతు వ్యతిరేకులు మీరు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

MR.SPEAKER : Now, that's enough. Allegations, counter allegations you please save it up for short discussion. Now, the matter is closed. We will take up the entire thing in short discussion. Now, I will take up the next question. No more on this. Now the question No. 9563, Minister for Forest and Environment. మిగతా ఇష్యూస్ immediately after 11.00 am షార్ట్ డిస్కషన్స్‌లో టేకప్ చేస్తాను. Now, the rest of the questions will be taken up.

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ : మినిష్టరు గారు ఒక్క నిముషం కూర్చోండి. ఇంకా నాలుగైదు ప్రశ్నలు మిగిలిపోయి ఉన్నాయి. అంటే అరగంటలో క్వశ్చన్ అవర్ పూర్తవుతుంది. తరువాత ఇదే అంశం పై నేను టైం ఇస్తాను. అప్పుడు చర్చించండి. No more on this. Yes, Minister for Environment. I am sorry, no more on this. At 11.00 A.M. I will talk it up. మిగతా ప్రశ్నలను కూడా పూర్తి చేసి పదకొండు గంటలకు ఈ విషయాన్ని టేకప్ చేద్దాము. అప్పుడు ఈ విషయంపై విమర్శించండి, సమర్థించండి, but not now. I am not closing it. I will finish rest of the questions.

(అంతరాయం )

అరగంట ఓపిక పట్టండి. Chandrababu Naidu Garu at 11 clock I will continue it. I have stopped the Minister also. The floor is yours.

(వట్టి మాటలు మాకొద్దు, రైతులకు ఎరువులు కావాలి అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేశారు. )

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు (రాజమండ్రి): అధ్యక్షా, అడవులలో స్వేచ్ఛగా, నిక్షేపంగా తిరగవలసినటువంటి క్రూర జంతువులు ఈ మధ్య జనారణ్యంలోకి వచ్చి, ఇటు జంతువులకు, అటు ప్రజలకు కూడా ప్రాణ సంకటంగా తయారయ్యాయి. రాజమండ్రి పట్టణంలో చిరుతల హడావుడి మరీ ఎక్కువై , అక్కడి ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురైనారు. .......

(రైతులకు ఎరువులనందించలేని అసమర్థ మంత్రి రాజీనామా చెయ్యాలి అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు.)

MR. SPEAKER : Mr.Suryaprakasa Rao garu there is some trouble in the House. Please be seated. రైతు ఇష్యూపైన immediately after question hour టేకప్ చేస్తానని చెప్పాను. ఇది మొదటి ప్రశ్న. ఇంకా తొమ్మిది ప్రశ్నలు ఉన్నాయి.

---

* Expunged as ordered by the Chair

(వ్యవసాయ శాఖా మంత్రి రాజీనామా చెయ్యాలి అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు.)

MR. SPEAKER : The House is adjourned for 10 minutes.

( Then the House was adjourned at 9.56 A.M.)

## (THE HOUSE REASSEMBLED AT 10.24 A.M.)
**(HON'BLE SPEAKER IN THE CHAIR)**

MR. SPEAKER: Yes, we are left with five more minutes to complete the question hour and I will try to take up one more question. Before taking up the next question, let me convey my best wishes on behalf of the House to Sri Challa Ramakrishna Reddy, Hon'ble Member on his Birth Day.

(INTERRUPTIONS FROM THE HON'BLE MEMBERS BELONGING TO THE T.D.P.)

### నగరాలలోకి క్రూర జంతువుల ప్రవేశం

ప్రశ్న నెం . 12 (9563)

శ్రీ ఆర్.సూర్యప్రకాశరావు – గౌరవనీయులైన అడవులు, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ ) వన్యమృగాలు రాష్ట్రంలోని సమీప అడవుల నుండి నగరాలలలోకి ప్రవేశిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, చిరుత పులులు రాజమండ్రిలోకి ప్రవేశించడాన్ని, ఉత్తర కోస్తా ఆంధ్రప్రాంతంలోకి ఏనుగులు దాడిచేయడాన్ని నివారించేందుకు ప్రభుత్వం తీసుకున్న శాశ్వత చర్యలేమిటి;

ఇ) అడవులు, రవాణా, హోం శాఖల సహకారంతో తగు చర్యలు తీసుకొనే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

**అడవులు, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి ( శ్రీ ఎస్.విజయ రామరాజు)ః**

అ) అవునండీ, అప్పుడప్పుడు ఇట్టి సంఘటనలు జరుగుతున్నవి.

ఆ) i) జిల్లాలన్నింటిలోను డివిజనల్ అటవీ అధికారుల అధీనంలో '' ట్రాప్ కేజెస్'' ను వుంచడమయింది. వన్యమృగాలను పట్టుకొని, వాటిని అడవులలోని లోతట్టు ప్రాంతాలలో విడిచిపెట్టవలసిందని లేదా చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ అనుమతితో జంతు ప్రదర్శనశాలకు పంపించవలసిందని డివిజనల్ అటవీ అధికారులను ఆదేశించడమయింది.

ii) మండువేసవిలో వన్యమృగాలు దారితప్పి పట్టణాలకు తరలకుండా చూసేందుకోసం, వాటికి నీటిని ఏర్పాటు చేయడానికి అటవీ ప్రాంతాలలోని వన్యమృగాల అభయారణ్యాల అంచులలో 1000 కృత్రిమ నీటి కుంటలను ఏర్పాటు చేయడమవుతున్నది.

iii) శ్రీకాకుళం జిల్లాలో ఆరు ఎనుగులను ప్రస్తుతానికి రిజర్వు అడవులకు మాత్రమే పరిమితం చేయడమయింది.

ఇ) లేదండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఆర్.సూర్యప్రకాశరావు: అధ్యక్షా, అటవి జంతువులు ఈ మధ్య జనవాసాలలోకి దారి తప్పిరావడం ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది. రాజమండ్రి పట్టణంలో ఈ చిరుత న్యూసెన్సు మరీ ఎక్కువగా వుంది. ఈ మధ్య కాలంలో వచ్చిన కొన్ని పేపర్ క్లిపింగ్స్ తమరి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఆదుగోపులి, ఇదిగో కూన, దడిపిస్తున్న వదంతులు, జాడలేని చిరుతలు, మళ్లీ కలవరం, అటవి శాఖ అధికారుల గాలింపులు,

వెంటాడుతున్న చిరుతల భయం, కంటికి కునుకు కరువైన శివారు వసులు, ఇంచుమించుగా పట్టబడ్డ చిరుత, ఇంచుమించుగా మూడుసార్లు వివిధ ప్రాంతాలలో చిరుతలు పట్టుబడ్డాయి. గౌరవ మంత్రివర్యులు సమాధానం చెబుతూ ఈ చిరుతలు పట్టుబడడానికి ప్రధాన కారణం ఏమిటంటే నీటి సౌకర్యంలేదని చెప్పి మంత్రిగారు చెప్పారు. వెయ్యి నీటి కుంటలు ఏర్పాటు చేస్తామన్నారు, ఎప్ప టిలోగా చేస్తారు, ఈ జనారణ్యంలో స్మగలర్లు అడవులను విపరీతంగా నరికి వేస్తున్నారు. అలాగే వివిధ మార్కెట్లలోకి జంతువులను తీసుకొచ్చి బహిరంగంగా అమ్మడంవల్ల కూడా............

శ్రీ ఎస్.విజయ రామరాజు: అధ్యక్షా, నేను ఇదివరకే మనవి చేశాను. రాజమండ్రి పట్టణంలో.....................

మిష్టర్ స్పీకర్: మినిష్టర్‌గారు ఒక్క నిముషం

( తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

## సభా కార్యక్రమము

## రైతులకు కాంప్లెక్స్ ఎరువుల సరఫరా గురించి

మిష్టర్ స్పీకర్: రైతు సమస్య గురించి మాట్లాడుదాము, దీనికి ఇక్కడ సమస్య ఎందుకు, మీరు పోయి అక్కడ కూర్చొండి, మీకు అల్లరి కావాలనా, చర్చ కావాలనా, అదే టేకప్ చేస్తామని చెబుతున్నాను. మీరు వెళ్లి కూర్చొండి , మీరు ఒక నిముషం కూర్చొండి, నేను చెబుతున్నాను. మీకు హౌస్‌లో ఏమి అవుతుందో మీకు అయిడియా వుందా, నేను చెబుతున్నాను. I have converted that question into short discussion and it will be taken up today at 11' o clock.

(INTERRUPTIONS)

నేను అదే చెప్పాను కదా? We will reopen the issue at 11' o clock. We will take up the matter for discussion. ఇప్పుడు నేను రెండు గంటలు టైము ఇస్తున్నాను , ఈ రెండు గంటల్లో మీరు వారిని ఏమి అంటారో, వారు మిమ్ములను ఏమి అంటారో అనుకోండి, మీరు అక్కడకు పోయి కూర్చొండి మొదలు.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు పోడియం వదలి తమ, తమ స్థానాలలో కూర్చొన్నారు)

Now, it is 10.30 a.m. Remaining questions are deemed to have been answered (అనుబంధము-1) except the questions that are postponed at the request of the Hon'ble Members.

ఉ.10.30

## ప్రభుత్వ బిల్లు

## 2008, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KANNA LAXMINARAYANA (Deputising the Hon'ble Minister for Commercial Taxes): Speaker Sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2008."

MR. SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2008."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## సభాసమక్షంలో ఉంచిన పత్రములు

All the Papers are deemed to have been laid on the Table.

1. "A copy of the 20th Annual Report of the Andhra Pradesh Beverages Corporation Limited for the year 2006-2007, as required under Section 619(3) of the Companies Act, 1956, along with reasons for delay.
2. "A copy of the 47th Annual Report and Accounts of the Andhra Pradesh State Warehousing Corporation for the year 2004-05, as required under Section 31 (11) of Warehousing Corporation Act, 1962.
3. "Acopy in each of the Audit Report on the Accounts of Vijayawada-Guntur-Tenali-Mangalagiri Urban Development Authority for the years 2001-2002 and 2002-2003, as required under Section 24(4) of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975, along with reasons for delay."

Now, before we take up the Short Discussion, we will have the Zero Hour.

## సభా కార్యక్రమము

## టిడిపి శాసన సభ్యులు శ్రీ కరణం బలరాం సస్పెన్షన్ గురించి

డా. నాగం జనార్థన్ రెడ్డిః అధ్యక్షా, ఒకటి మేము విజ్ఞప్తి చేయదల్చుకున్నాం. తోటి శాసన సభ్యుడు శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి గారు ఈ సభలో జరిగింది, ఎక్కడనో ఒంగోలులో వాళ్ల ప్రజలకు ఏదో వివరించేటప్పుడు అక్కడ జరిగినటువంటి సంఘటనల మీద శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి గారు నిన్న కూడా చెప్పారు. నేను ప్రత్యక్ష సాక్షిని కాదని, ఏ ఒక ప్రత్యక్ష సాక్షిని కూడా విచారించకుండా, ఇచ్చిన రెండు సి.డి.లు కూడా differentగా వున్నప్పుడు, ఆ సి.డి.ల veracity గాని, authenticity గాని, దానిని వెరిఫై చేయకుండా, సార్, మీరు విజ్ఞులు మీకు తెలియనది కాదు. Even Supreme Court settled Laws వున్నాయి. ఏదైనా పత్రికలలో వచ్చిన, ఒక వేళ ఆడియోలో గాని, వీడియోలో గాని వచ్చిన.......

MR.SPEAKER: Now, this is the matter relating to the Privileges Committee Report. Are you referring to that? Are you referring to the Privileges Committee Report? What is that you want to add to that in the Zero Hour?

డా. నాగం జనార్థన్ రెడ్డిః అధ్యక్షా, దీనిలో మేము ఒక్కటే కోరుతున్నాం. దాని మీద ఎవరిని విచారించ లేదు. ప్రింట్ మీడియాలో వచ్చిన వాళ్లను గాని, ఎలక్ట్రానిక్ మిడియాలో ఎవరైతే ప్రచారం చేశారో వారిని కూడా విచారించ లేదు.

మిస్టర్ స్పీకర్ః జనార్థన్ రెడ్డి గారు దయచేసి మీరు వినండి. There are two options. Because it is a matter related to a Committee Report. The Report has been laid here. Now, if you want to add anything more to that, if you think you are not happy or if you have any comments to be made, yesterday was the time. But today, if you want to raise it, you can send me a letter. That matter will be examined and appropriate action in that regard will be taken.

డా. నాగం జనార్థన్ రెడ్డిః అధ్యక్షా, నాలుగు మాటలు రికార్డులోకి పోనియండి.

మిస్టర్ స్పీకర్ః నాగం జనార్థన్ రెడ్డి గారు now, this is a matter which has been tabled by the Privileges Committee. After that, if you want to pass your comments, you please write me a letter in that regard. Definitely, appropriate action on your letter would be taken.

డా. నాగం జనార్థన్ రెడ్డిః అధ్యక్షా, నిన్న adopt చేసిన దాంట్లో సార్, ఇన్ని పక్షాలు వున్నాయి. ఎవరి అభిప్రాయం కూడా తీసుకోలేదు. మాట్లాడానికి కూడా అవకాశం ఇవ్వ లేదు.

MR SPEAKER:: Now that you made your point. Now that you have made a mention of it, I am also requesting you to send me a letter. You kindly send. There are certain conventions which need to be followed. You have expressed your opinion. You have certain comments to be made. You have your observations. Kindly forward me a letter. We will leave it there now.

డా. నాగం జనార్థన్ రెడ్డిః సార్, లెటర్ పంపించాము. రెండు మాటలు మాట్లాడనీయండి.

మిస్టర్ స్పీకర్ః డా. నాగం జనార్థన్ రెడ్డి గారు మెన్క్షన్ చేశారు. చెప్పారు.

డా. నాగం జనార్థన్ రెడ్డిః సార్, నిన్న abrupt గా adopt చేసినారు.

MR SPEAKER: Now, you kindly give me a letter in this regard. Now we will take up the Zero Hour.

డా. నాగం జనార్థన్ రెడ్డిః సార్, నాకు మాట్లాడానికి అయితే అవకాశం ఇవ్వండి.

MR SPEAKER: I said you first write a letter.

డా. నాగం జనార్థన్ రెడ్డిః సార్, మాకు సబ్జెక్టు మాట్లాడానికి అవకాశం ఇవ్వండి.

MR SPEAKER: Now Rajaiah garu.

మిస్టర్ స్పీకర్‌: నాగం జనార్ధన్ రెడ్డి గారు మీరు ఒక వేళ నాకు లేటర్ పంపిస్తే, I will examine that. This House cannot take up the matter once it is over. I am not disputing your objection. You please write a letter. Yes, Rajaiah Garu. నిన్న ఒక అంశం జరిగింది.

(INTERRUPTIONS)

You kindly send me a letter in that regard. I am ceased of the matter. If you send me a letter, I will examine that.

(INTERRUPTIONS CONTINUED)

This is a Zero Hour mention. You cannot all the time buldoze like this. Please sit down. I made a suggestion. Yesterday, the House has debated and the House has taken a decision. If you have anything more to add, please send me a letter. Kindly send me a letter now. Let us leave it here now. We cannot comment on the decision of the House. Please kindly consider. No it cannot happen like that.

(INTERRUPTIONS)

You kindly send me a letter. In the afternoon I will examine it. Yes Chandrababu Naidu Garu.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః నేను జీరో ఆవర్ క్రింద అయితే ఏమి రెయిజ్ చేయలేదు. నిన్న అప్రాప్రియేట్‌గా హౌజ్ అడ్జర్న్ అయింది. మేజర్ ఇష్యూ అది. మేము ఒక లెటర్ కూడా నిన్న ఇచ్చాం. లెటర్ ఇచ్చిన తర్వాత ఛైర్మన్ అయినటువంటి శ్రీ గాదె వెంకట రెడ్డి గారు మాట్లాడారు. దానిపైన మా వాళ్లు ఎవరైతే శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి గారు పూర్తిగా చెప్పలేకపోయారు. కాని, పూర్తి చేయక మునుపే హౌజ్ అడ్జర్న్ చేసుకొని, మోషన్ అయితే adopt చేసుకొనిపోయారు. అధ్యక్షా, అది కూడా వాయిస్ vote adopt చేసుకొని పోయారు. ప్రతిపక్ష నాయకులం అందరము వున్నాం. కనీసం మా అభిప్రాయాలు కూడా తీసుకో లేదు. ఈ రోజు మిమ్ములను రెక్వెస్టు చేస్తున్నాం. దానికి అవకాశం ఇవ్వండి. లెటర్ అయితే నిన్నే మీకు ఇచ్చాం. ఆ లెటర్ మీ దగ్గర వుంది. కాదంటే జీరో ఆవర్ మేము reject చేయడం లేదు. జీరో ఆవర్ ముందు తీసుకుంటారో, వెనుక తీసుకుంటారో అనేది మీ ఇష్టం. ఎందుకంటే ఇది చాలా అన్యాయం.

మిస్టర్ స్పీకర్‌: శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు, మీరు లెటర్ ఇచ్చారు. Besing on the letter, the motion has been moved yesterday. After the motion was moved, it was put for discussion. The rules very clearly say not more than ½ hour. Well within that scope of time, how many Members, ఎంత మంది సభ్యులు మాట్లాడారనేది, మీ అభ్యంతరం. మా సభ్యులు కొందరూ మాట్లాడినారు. ఇంకా కొందరు సభ్యులు మాట్లాడాలని చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః మేజర్ ఇష్యూస్ వున్నప్పుడు మీరు వుండాలండి. మీరు వుంటే మీకు ఒక ఐడియా వచ్చేది. సార్, మీరు మమ్ములను గైడ్ చేయండి. సార్, ఇక్కడ చాలా ఇష్యూస్ వున్నాయి.

(తెలుగు దేశం పార్టీ సభ్యుడు శ్రీ పి. కేశవ్ సార్, మీరు నిన్న చైర్‌లో వుంటే బాగుండేదని అన్నారు.)

మిస్టర్ స్పీకర్: శ్రీ పి. కేశవ్ గారు నన్ను ప్రతిసారి చైర్‌లో కూర్చోమంటారా? I don't know what way I attract you. You always want me in the Chair. Anyway, thanks for that compliment.

(Laughter from all sides.)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మేము మిమ్ములను రెక్వెస్టు చేయడం ఏమిటంటే నిన్న abruptగా హౌజ్ అడ్జర్న్ అయింది. దీనిలో చాలా వరకు విషయాలు చూస్తే, చాలా heatedగా, చాలా కక్ష సాధింపు చర్యగా గవర్నమెంట్ చేశారనేది మా అభిప్రాయం. చాలా స్పష్టంగా మేము మీకు చెప్తాము. సార్, మిమ్ములను కోరేదేమిటంటే హౌస్‌లో చిన్న చిన్న విషయాలలో మీరు అందరి ఫ్లోర్ లీడర్ల అభిప్రాయాలు అడుగుతారు. ఒక మేజర్ ఇష్యూ మీద కనీసం ఫ్లోర్ లీడర్ల అభిప్రాయాలు అడుగకుండా, అదే మాదిరిగా ఒక రాజ్యాంగంలో ఎప్పుడు లేని విధంగా ఒక చరిత్ర సృష్టించారు. 6 నెలలుగా ఒక సభ్యుడిని సస్పెండు చేయడం, ఇటీవల కాలంలో మన రాష్ట్రం అసెంబ్లీలో ఎప్పుడు లేదు. దేశంలో కూడా ఎక్కడా వుందని అనుకోను. అది కూడా అసెంబ్లీలో జరిగిన చర్చలో కాదు. బయట అన్నారనే పేరుతో ఎంక్వైరీ కూడా ప్రాపర్‌గా చేయలేదు. మీరు మమ్ములను గైడ్ చేయండి. ఏ రూల్ క్రింద నోటీసు ఇవ్వమని అంటే అలా ఇస్తాము. లేకపోతే జీరో ఆవర్ అంటే మేము కూర్చోమంటే కూర్చుంటాం. జీరో ఆవర్ మేము ఉపయోగించుకుంటాము. జీరో ఆవర్ అంటే ముందు మాట్లాడి కంప్లీట్ చేస్తారంటే చేయండి.

మిస్టర్ స్పీకర్: ఈ సబ్జెక్టును ప్రివిలేజ్ మోషన్ కమిటీకి రిఫర్ చేశారు. The Privileges Committee sat on the subject. వారు దీనిని చర్చించి they have given a Report. The Report has been adopted by the House. So, నేను గాని, ఎవరూ గాని, now nobody can question the powers of the House. Kindly bear with me for a minute. The Leader of the Opposition wanted a guidance on this. He feels that his expression or his opinion needs to be considered.

ఉ.10.40

ఈ అంశం పైన ఏమి చేయాలి అనే సూచన వారు అడుగుతున్నారు. My advice to you is please write a letter to me today itself and that matter will be examined. That is the only option left because this is the decision of the House. ఇప్పుడు ఈ అంశం మీద మీకు మరలా సమయం వృథా కాకుండా మీరు నాకు ఒక లెటర్ వ్రాయండి. It will be examined. హౌస్‌లో మన పర్సనల్ ఇష్యూస్‌కి మీరు బాధ పడే అవసరం లేదు.

DR.N.JANARDHANA REDDY: We are not party to it.

MR.SPEAKER: When it is a decision of the House, it may be proper. Now, to end this matter, and to avoid further loss of time, I will suggest one thing. Yes, you please write a letter. It will be considered.

(INTERRUPTIONS FROM MEMBERS,TDP CONTINUED)

Rajeswara Rao Garu, I would not like the House to deabte the matter which has been taken up yesterday. But I have not closed the issue. Once again, after the sentiment expressed by the Leader of the Opposition, I have given a suggestion. Kindly send me a letter today. Yes, ultimately, the House is always flexible. I said give me a letter today. It will be examined.

SRI CH.RAJESWARA RAO: I am on a Point of Order.

MR.SPEAKER: Yes, what is your Point of Order?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, మీరు అనుమతి ఇస్తే కదా నేను మాట్లాడేది.

MR.SPEAKER: When the Chair is giving clarification, there is no Point of Order. But if you have any submission, you kindly submit.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : పెద్ద మనిషి అనే కాదు, మన శాసనసభ యొక్క నిబంధనల ప్రకారం కూడా మనం ఇచ్చినటువంటి ప్రివిలేజ్ మోషన్ ఎవరు ఇచ్చినప్పటికీ, ప్రివిలేజ్ కమిటీకి కూడా ఒక సంపూర్ణమైన అధికారం ఉంది. సబ్జెక్ట్ పైన థరోగా డిస్కస్ చేసి, నిర్ణయానికి వచ్చి శాసనసభకు స్పష్టంగా నివేదిక సమర్పిస్తారు. నివేదిక సభ ముందుకు వచ్చిన తరువాత, ప్రివిలేజ్ కమిటీ యొక్క రిపోర్టును యథాతథంగా అనుమతించాలి అనే నిబంధన లేదు. ఈ సభ ఆ నిబంధనను దృష్టిలో పెట్టుకొని ఆ నివేదిక పైన చర్చించి ఎవరయినా అభ్యంతరం చెపితే, సహజంగా, సాధారణంగా మా అనుభవం, మీ అనుభవం కూడా, అధికారులు ఎవరయినా మన పైన అవమానమో, అక్రమమో చేస్తే ప్రివిలేజ్ కమిటీలో పరిష్కారం అవుతుంది. మహా అయితే రిపోర్టు ఈ సభ ముందుకు వస్తే ఇంప్లిమెంట్ చేస్తారు. గౌరవ శాసనసభ సభ్యుడు, అనుభవం ఉన్న ఆయన పైన అభియోగాలు వస్తే, ప్రివిలేజ్ కమిటీకి ఆ కంప్లయింట్ రెఫర్ చేసిన తరువాత, ఆ కమిటీ రిపోర్టును మేము ఛాలెంజ్ చేసినప్పుడు, దానిని చర్చనీయాంశముగా పెట్టినప్పుడు, విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించే అవకాశం ఇవ్వకుండా చేశారు. అధ్యక్షా, అప్పుడు తమరు సీట్లో లేరు. వారు ఏదో విధంగా హజల్ చేసి, తొందరపడి ఏక పక్షంగా శాసనసభ, ప్రజాస్వామ్య పద్ధతిని గొంతు నులిమిన పద్ధతిలో తీర్మానం చేశారు. ఇది నిరంకుశత్వం, అన్యాయం, అప్రజాస్వామికం. దీనిని ఇలాగే వదిలిపెట్టడానికి వీలు లేదు. మీరు దానిని దృష్టిలో పెట్టుకొని నాకు అవకాశం ఇవ్వాలి. మిగతా వారు చర్చించినటువంటి విషయాలు రుజువు చేయనివ్వకుండా వాదించడం జరిగింది.

MR.SPEAKER: Now, let us leave it here. Kinldy listen to me. రాజేశ్వరరావు గారు, మీరు బాగానే చెప్పారు కానీ, దీనిలో ఒక చిన్న ఇష్యూ ఉంది. The House has passed a Resolution. What did I suggest now?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : శాసనసభ సభ్యుని పట్ల ఆ విధంగా జరిగితే భరించడానికి వీలు లేదు. తప్పకుండా ఈ అంశం ఏదో విధంగా చర్చకు రావాలని నేను కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : రాజేశ్వరరావుగారూ మీరు బాగానే చెప్పారు. I also made it very clear that it is the decision of the House. జనార్దనరెడ్డిగారు మీరు మొట్టమొదట ఈ అంశం గురించి లేవనెత్తగానే I have told that as a Member you are entitled to raise the issue concerning your Member. If you feel that something more can be done, I said there are ways and means of doing it and the proper way to attending that matter would be first write a letter to the Speaker. మీరు లేఖ పంపింది వేరే దానికి. మీరు పంపించిన దానికి చర్చ కావాలన్నారు. That issue is closed. Now, the issue is you want that issue to be discussed. దానిపైన మీకొక అభిప్రాయం ఉంది. దయచేసి నాకు వ్రాయండి, that will be examined. That is the issue now. Nore more than that.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

It is enough. I have made it very clear. Whoever sits in the Chair, the decision of the Chair is final. Whatever decision is taken by the Chair, it is final. Nobody can question that. Yes Rajaiah Garu...

శ్రీ నోముల నర్సింహయ్య : ఒక్క నిమిషం ఇవ్వండి సార్....

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారు, వారిని లేఖ వ్రాయమన్నాను. That's O.K. I have made a suggestion.

(శ్రీ నోముల నర్సింహయ్య లేచి నిలబడి ఉన్నారు)

నరసింహయ్యగారూ, నేను చెప్పేది విన్న తర్వాత చెప్పండి. దీనిపైన I am asking them to write a letter to me. On that, it will be taken up. ఒక లేఖ వ్రాయమని చెప్పాను. ఓ.కే. వాళ్లు ఒకవేళ లేఖ వ్రాయను అంటే, నోటీసు ఇవ్వండి. Give me a notice. That will be examined. నేను లెటర్ ఇవ్వను, నోటీసు ఇవ్వను, ఇట్లాగే నిలబడి మాట్లాడుతాను అంటే , I am sorry. That cannot be allowed.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఛైర్‌ను గౌరవించడం, మా ప్రథమ కర్తవ్యం సార్. ఛైర్ ద్వారానే సభ ఔన్నత్యం నిలబెట్టబడుతుంది. ఆ సభా ఔన్నత్యం విషయానికి సంబంధించి సభలో జరిగే అన్ని అంశాలు ప్రజలకు ఉపయోగపడాలి, ప్రజలకు మేలు జరగాలి మన లెజిస్లేషన్ వల్ల. రాజ్యాంగానికి ఎవరూ అతీతులు కారు. We are under the purview of the Constitution of India. భారత రాజ్యాంగాన్ని అనుసరించి, భారత సాక్ష్యాధార చట్టం (ఎవిడెన్స్ యాక్ట్) వచ్చింది. Hearsay evidenceతో, mere prima-facie కేసుతో ఏ అంశం మీద అయినా పరిగణనలోకి తీసుకోవడానికి వీల్లేదు......

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారూ, you kindly listen again. ఒక్క నిమిషం నరసింహయ్యగారు కూర్చోండి. One minute. There cannot be any diversification of facts. మీరు లేవనెత్తిన అంశం relates to the Privileges Committee Report. Privileges Committee consists of Members from various political parties.

(శ్రీ నోముల నరసింహయ్య, తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

డా.ఎన్. జనార్ధన రెడ్డి : మీరు నిన్న ఛైర్‌లో లేరు సార్.

MR.SPEAKER: You see, if you do not have the patience to listen to what I am saying, what more can I say? Members belonging to all political parties are Members of that Committee. ఒక నిమిషం మీరు కూర్చోండి. That Committee sat. The Committee went through the whole thing. ఆ కమిటీలో అనేక అభిప్రాయాలు వచ్చాయి. ప్రతి సభ్యుడి యొక్క అభిప్రాయాన్ని ఆ రిపోర్టులో పొందుపరచి, ఆ రిపోర్టును సభ ముందు పెట్టడం జరిగింది. The House has given its verdict. Now the question is TDP is saying that they are not party to it and they were not given the opportunity. What I was suggesting was how to reopen the issue again?

(శ్రీ నోముల నరసింహయ్య నుండి అంతరాయం)

అవునండీ, రిపోర్టులో ఉంది. Your party views are in the Report.

శ్రీ ఎం.ఏ. గఫూర్ : ఇక్కడ ఒక ముఖ్యమైన అంశం ప్రస్తావనకు వచ్చినపుడు ఎవరైతే కంప్లయింట్ ఇచ్చారో ఆయన ఆదేశాల ప్రకారమే నిన్న సభ నడిచింది. ఆయన తప్ప ఎవరూ మాట్లాడలేదు ........

మిస్టర్ స్పీకర్ : అవును గఫూర్ సాబ్, what am I saying? I have asked Janardhan Reddy to give me a letter. ఒక పద్ధతి ప్రకారం హౌజ్ ముందుకు తీసుకుని రావాలి. There has to be a mechanism to bring it to the House. What is the procedure to be adopted? I have told them to give me a notice. You quote some provision or the rule. Then I can open up the matter. ఇప్పుడు నేను మీ ఆప్షన్స్ క్లోజ్ చేయలేదు కదా ! The House is very much open on this issue. Now, please sit down.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

I have suggested certain things.

శ్రీ కె. రోశయ్య :అధ్యక్షా ...అధ్యక్షా.....

MR.SPEAKER: Yes, Minister for Legislative Affairs.

ఉ.10.50

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులు పెద్దలు రాజేశ్వరరావుగారు ఈ సభ సర్వ సత్తాక సభ అని, ఈ సభ నిర్ణయించాలి, చర్చించాలి అనే మాట చెప్పారు. కనుక నేను ఒక మాట మనవి చేస్తున్నాను రాజేశ్వరరావుగారికి గాని, మిగతా పెద్దలకు గాని. సభను సర్వ సత్తాక సభ అని అందరం అంగీకరిస్తున్నాము. అయితే సభ నడుపుకునే దానికి కొన్ని నిబంధనలు ఉన్నాయి. మన నిబంధనావళి ప్రకారం సభ నడుపుకోవాలే కాని, అలా కాకుండా, నిబంధనావళిని ప్రక్కకు పెట్టి నడిపించే దానికి ప్రయత్నం చేయడం అది సబబైన పద్ధతి కాదు. అధ్యక్షా, రూల్స్ స్పష్టంగా చెపుతున్నాయి. ఒక ప్రివిలేజ్ నోటీసు మీద సభాపతిగా, మీరు ఆ నోటీసును ఎగ్జామిన్ చేయవలసిందిగా ఆదేశించినపుడు, కమిటీ తనకు ఉన్న పద్ధతుల ద్వారా ఎగ్జామిన్ చేస్తుంది. ఆ కమిటీలో అన్ని పార్టీల వాళ్లు, విద్యా వంతులు సభ్యులుగా ఉన్నారు. ఆ కమిటీ పూర్తిగా ఎగ్జామిన్ చేసి, ఫైనల్‌గా ఒక కన్‌క్లూజన్‌కు వచ్చి వారు ఒక రిపోర్టును సభ ముందు పెట్టారు. కమిటీ రిపోర్టు విషయానికి వస్తే, కౌల్ అండ్ షక్దర్ పుస్తకంలోని పేజి నంబరు 851 ను ఒకసారి చూడండి. After the report of the Committee has been presented to the House, the Chairman or a Member of the Committee or any other Member may move that the report be taken into consideration, whereupon, the Speaker may put question to the House. Before putting the question to the House, the Speaker may permit a debate on the motion, not exceeding half-an-hour in duration.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : నార్మల్లీ ............

శ్రీ కె. రోశయ్య : నిన్న ఎంతసేపు డిబేట్ జరిగింది దీని మీద సార్? 15 నిమిషాలా, 13 నిమిషాలా అని నేను చెప్పేది కాదు. ఎంత మంది ఎంతసేపు మాట్లాడింది అంతా రికార్డు అయి ఉంటుంది. అందరూ కలిసి ఎంతసేపు మాట్లాడారు?

శ్రీ నోముల నర్సింహయ్య : నిన్న మాకు అవకాశం ఇవ్వలేదు.

శ్రీ కె. రోశయ్య : మీకు ఇవ్వాలని ఎక్కడా లేదు. ఎక్కడ ఉందో చూపించండి.

(అంతరాయం)

నరసింహయ్యగారూ, మీరు కన్వీనియంట్‌గా మాట్లాడేందుకు ప్రయత్నించకండి. జనార్దనరెడ్డిగారు, ఏదో అరచి సభను కంట్రోలు చేద్దాం, అదుపులోకి తెచ్చుకుందామనే ప్రయత్నం చేయమాకండి. నిబంధనావళి ప్రకారం, పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పారు, వారు చెప్పినటువంటి మాటే, రాజేశ్వరరావుగారూ, మీరు చూసి చెప్పండి. ఏ డిబేట్ ఎంత సేపు ఉండాలి? మీ ఇష్టం వచ్చినంత సేపా?

సార్, ఇంకొకటి కూడా ఉంది. In the motion, that the report be taken into consideration, there can be a motion or amendment that a House agrees or disagrees or agrees with amendment to the Report. సార్, నిబంధనావళి ప్రకారం, ఆ రిపోర్టుకు ఎవరైనా అమెండ్‌మెంట్ ప్రతిపాదించడం కాని ఏమీ లేకుండా, మాట్లాడి సభను స్థంభింపచేసే దానికి ప్రయత్నం చేసి, తీర్మానాన్ని ఓటింగ్‌కు పెట్టినపుడు, ఓటింగ్ కాదు, మాకు డివిజన్ కావాలి అని కూడా అడక్కుండానే సభను అర్ధాంతరంగా వాయిదా వేయించింది వాళ్లు.....

(అంతరాయం)

వాయిదా వేయించి, ఇవ్వాళ వచ్చి మళ్లీ మాట్లాడుతున్నారు. సభాపతి పట్ల ఉండవలసిన గౌరవం ఇదేనా? ఎప్పుడైనా మనం నిబంధనావళి ప్రకారం నడుచుకుంటున్నామా?

(అంతరాయం)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా ....

మిస్టర్ స్పీకర్ : దీనిపైన see I advise దీంట్లో రాజేశ్వరరావుగారు you see, technically. I made it very clear. You have made your point. He has referred to the Ruling. He has very clearly stated the provisions available for the Hon'ble Members while discussing the report of the Privilege Committee. That has been abundantly made clear. ఆ తర్వాత, then, if you feel that something more can be done in this regard, please quote the Rule or give a notice under the Rule or motion. You yourself agree that there is a Rule ఇప్పుడు మీరే రూల్ లేదంటున్నారు కాబట్టి, ఆ రూల్ లేకపోయినా, నేను వారికి ఒక ప్రొవిజన్ కల్పించాను. So that the House should move forward. ఇప్పుడు మన గురించి ఈ సభను స్థభింపచేయడం బాగుండదు. మీరు నాకొక లెటర్ పంపించండి. That will be examined. Now we will get back to the normal business. That is appropriate. Kindly be seated.

(అంతరాయం)

That is enough now. There is no ambiguity and there is no confusion. The Rules are very clear.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుగారు : ఒక్క నిమిషం అధ్యక్షా. రోశయ్యగారు మాట్లాడుతూ,

మిస్టర్ స్పీకర్ : రాజేశ్వరరావుగారూ ఒక్క నిమిషం. Whatever you wanted to say, I have put it in one simple line and made the life easier for all of us. I said, give a letter and let us close the issue. ఇప్పుడు మనం ఈ విధంగా పట్టింపులకు పోతే ఈ సభ ఒక్క నిమిషం కూడా ముందుకు వెళ్లడానికి వీలుండదు. ఎందుకంటే, రూల్స్, ఇవన్నీ ఏ విధంగా పాటించాలో ఒక్కసారి అర్థం చేసుకుంటే, మనం ఎన్ని రూల్స్ పాటిస్తున్నాము, ఎన్ని conventions పాటిస్తున్నాము? వీటన్నింటిని మనం చూస్తూనే ఉన్నాము. You see, I am trying to be as flexible as possible. Now, do not stretch me beyond a point.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : ఒక్క నిమిషం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : Now, can you quote me a Rule? With all respect, రాజేశ్వరరావుగారూ, మీరు అంతసేపు అక్కడ నిలబడితే నాకు బాగుండదు. మీరు ఏదైనా రూల్ కోట్ చేయండి.

SRI CH. RAJESHWAR RAO: Sir, it is the fundamental right of the Member of the House.

MR SPEAKER: (pointing towards Sri Ch. Rajeshwar Rao). You are a Senior Member. Kindly quote the Rule and guide the Chair.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ శాసనసభామాత్యులు కౌల్ అండ్ షక్దర్ పుస్తకంలోని రిలవెంట్ పోర్షన్ ఒకటి చదివి వినిపించారు. నేను దాన్ని పూర్తిగా ఆమోదిస్తున్నాను. అయితే సామాన్యంగా జరిగేది, ప్రాక్టికల్ ఎక్స్‌పీరియన్స్‌తో చెపుతున్నాను, మీరు కూడా సీనియర్ సభ్యులుగా మీకు కూడా అనుభవం ఉంది. మనం సామాన్యంగా ప్రివిలేజెస్ కమిటీకి రిఫర్ చేసే 99 శాతం కేసుల్లో, కొన్ని కొన్ని సందర్భాల్లో ఏవయితే ప్రివిలేజిస్ కమిటీ పరిధిలోకి రాని అంశాలను కూడా, ఒక్కొక్కసారి అధికారులు మనల్ని ఏదో అన్నారని చెప్పి విచారణ చేసి, ఆ విధంగా తొందరగా నిర్ణయాలు చేసేస్తున్నాము. ఇక్కడ ప్రత్యేకించి గౌ.సభ్యుడి పైన, తోటి శాసనసభ్యుడు కంప్లయింట్ చేస్తే, దాన్ని ప్రివిలేజెస్ కమిటీకి పంపించారు. Normally half-an-hour అన్నారు. Abnormally ఒక ప్రత్యేకమైన పరిస్థితి. ఈ విషయం గురించి మేము డిబేట్ గురించి అడగటం లేదు. ....

MR SPEAKER: Just one minute. Let me just intervene. Kaul and Shakdher వారు normally అని అన్నారు. కాని the Rules of procedure and conduct of business in the Andhra Pradesh Legislative Assembly, Rule 258(2) clearly states "NOT EXCEEDING HALF-AN-HOUR" Normally and not exceeding అనే విషయంపై క్లియర్‌గా ఉంది. You see, the question here is రాజేశ్వరరావుగారు మనమంతా, we are getting on a technical point on the matter, which is already over. Now, the question before me is….

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, మీ దృష్టిలో the matter is over అని అన్నారు...

మిస్టర్ స్పీకర్ : నేను అనలేదు. The House has adopted it.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : మీరు ఆ విధంగా డిక్లేర్ చేయడాన్ని నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఆ విధంగా త్వరపడి, ప్రతిపక్ష సభ్యులకు అవకాశం కూడా ఇవ్వకుండా, సభ అంటే కేవలం రూలింగ్ పార్టీయే కాదు.
ఉ. 11 .00

ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వాలి . అయితే , ప్రతిపక్ష నాయకులకు తమ అభిప్రాయాలు చెప్పడానికి సరైన అవకాశం ఇవ్వకుండా చేయడం సరైనది కాదు . My proposal is, let all the opposition Members express their views on the report of the Privilege Committee.

(interruptions)

MR SPEAKER: You wanted the issue to be decided by vote. With due respect, ఒక వేళ దీనిపై మీ అభిప్రాయాలు చెబుతామని మీరు ఏదైతే అడుగుతున్నారో , you don't listen. నేను చెప్పింది కనీసం వింటున్నారా ? క్లోజ్ చేసిన ఇష్యూపైన పదిహేను నిముషాలు మాట్లాడారు . We did not allow the Hon'ble Member to be thrown out from the Assembly without any debate or without following the democratic procedure. Now the matter is closed.

మిస్టర్ స్పీకర్ ః యు ఆర్ సీనియర్ ............దీనిపైన ఇబ్బంది పడవలసిన అవసరం లేదు . ఒక లెటరు రాయండి . సరిపోతుంది . జీరో అవర్ ఇప్పుడు కంప్లీట్ చేసుకుందాము . మీకు వోటింగ్ కావాలంటే, are you ready?

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు ః పాయింటాఫ్ ఆర్డర్ .

MR SPEAKER: Please quote the rule. ఏ ప్రొవిజన్ ప్రకారం ఎలా చేయాలి . మీరు చెప్పండి . దయచేసి అర్థం చేసుకోండి . I have given ample opportunity వారిని లెటరు రాయమని చెప్పాను . We have nothing against any Member.

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు ః పాయింటాఫ్ ఆర్డరండి .

MR SPEAKER: You quote the Rule and guide me. నిన్న జరిగిన చర్చ క్లోజ్ అయింది . ఈ రోజు ఓపెన్ చేయాలంటే ఏ రూల్ క్రింద చేయాలి ? Just because the Speaker is flexible, the matter is sensitive. I have suggested a way out. నేను వారికి చెప్పాను . Kindly let him avail that option.

డా . ఎన్ . జనార్థన రెడ్డి ః మాకుండే ప్రివిలేజెస్, హక్కులు మాకున్నాయి .

MR SPEAKER: You kindly avail that. Nobody is disputing that. రాజయ్యగారూ మాట్లాడండి .

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలకు సంబంధించి సంఘమిత్రులు ఈ రోజు పనిచేస్తున్నారు . సంఘంలో కీలకమైన .............

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులంతా పోడియం వద్దకు వచ్చి చర్చకు అనుమతించవలసిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు )

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు రైతులకు సంబంధించిన ఇస్యూ టేకప్ చేస్తాను . రాజయ్యగారూ కూర్చోండి . ఇప్పుడు 11 .00 గం . లకు రైతులకు సంబంధించిన ఇస్యూ ఈ హౌస్‌లో టేకప్ చేయబడుతుంది . మిగతా ఏ అంశం కూడా టేకప్ చేయము . ఏదన్నా కావాలంటే నోటీసు ఇవ్వండి . లెటరు రాయండి . Nothing more than that. పర్సనల్‌గా మీకు ఏమన్నా ఉంటే నాకు లెటరు రాయండి . ఈ విధంగా కాదు . ఇప్పుడు నేను ప్రామిస్ చేసినవిధంగా రైతుల సమస్యలపైన చర్చ జరుగుతుంది . రైతుల సమస్య తప్ప మిగిలిన ఏ ఇస్యూ కూడా రావడానికి వీలులేదు . Any personal issues if you want to take, .మీరు నోటీసు ఇవ్వండి . మీకు రూల్స్ ప్రొవిజన్ లేకపోతే ఒక లెటరు రాయమని చెబుతున్నాను . అది కూడా ఎగ్జామిన్ చేస్తాను కానీ ఈ విధంగా హౌస్‌ను స్టాల్‌చేస్తే ఒప్పుకునేది లేదు . It will be examined. Now రైతుల ఇస్యూపైన మీరు చర్చ ప్రారంభించండి . దానికి చాలినంత సమయం ఇస్తాను . నేను మళ్లీ కూడా సభ్యులకు అపీల్ చేస్తున్నాను . మీరు దయచేసి కూర్చోండి . ఏ స్పీకరు కూడా ఇంతకంటే ఏమీ చేయలేరు . If you want, please give me notice. I have asked to give me the letter. ఇందులో అంత బాధపడవలసిన అవసరం లేదు . కానీ ఈ విధంగా మెంబర్స్ కొరకు అల్లరి చేయడం బాగుండదు . ఫార్మర్స్ ఇస్యూ కూడా మీరే మాట్లాడండి . ఈ విధంగా మీరు ప్రతిసారీ మీ సమయం కోల్పోతున్నారు.

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు : పాయింటాఫ్ ఆర్డర్ .

( పోడియం వద్ద ఉన్న టిడిపి గౌరవసభ్యులంతా " కాపాడండి, కాపాడండి, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి" అని నినాదాలు చేయసాగారు ).

ఈ విధమైన పట్టింపులు బాగుండవు . మీరు నాకు లెటరు రాయండి . రూల్స్ క్రింద నోటీసు ఇవ్వండి . That will not be allowed and it is not a good practice మీరు స్పీకరుకు లెటరు రాయండి . I will examine it లేకుంటే మీకు ఏమన్నా రూల్స్ ఉంటే దాని క్రింద చెప్పండి . 11 . 00 గంటలకు పార్మర్స్ ఇస్యూ అని నేను మొదటే చెప్పాను . ప్రారంభించండి . ఏమిటండి ఇది ? Immediately, I will take action. .మీరు వెళ్లి కూర్చోండి . మీకు ఉన్న ప్రొవిజన్స్ చెప్పాను . ఇంకేమి కావాలి ? ప్రజా ప్రతినిధులం ఇంత ఇగోయిస్టిక్‌గా ఉండకూడదు . ఏమిటండీ ఇది ?

( పోడియం వద్ద ఉన్న  టిడిపి గౌరవసభ్యులంతా " కాపాడండి, కాపాడండి, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి " అని తిరిగి  నినాదాలు చేయసాగారు ).

ఉ.11.10

( పోడియం వద్ద నుంచి తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు రైతులపై చర్చ ప్రారంభిస్తామంటే నేను స్టార్ట్ చేస్తాను.  లేకపోతే హౌజ్‌ను ఎడ్జర్న్ చేస్తాను.  మనకు రెండే మార్గాలున్నాయి.

( తిరిగి అంతరాయం )

............. If you want to discuss on farmers I will permit  లేదంటే హౌజ్‌ను ఎడ్జర్న్ చేస్తాను.

( తిరిగి అంతరాయం )

దయచేసి అర్థం చేసుకోండి.

The House is adjourned  for 10 minutes.

(Then the House was adjourned at 11.11 A.M.)

( సభ 10 నిమిషాల విరామం అనంతరం తిరిగి 11.36 ని.లకు ప్రారంభమయినది )
( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు )

మిస్టర్ స్పీకర్ః రైతుల అంశానికి సంబంధించి ఇప్పుడు షార్ట్ డిస్కషన్.

( అంతరాయం )

Let us start short discussions on farmers' issues now.

(interruption by Sri Rajaiah)

Zero hour is over. I am sorry Rajaiah Garu. Now, we will take-up farmers' issues and only short discussions as discussed in the agenda.

( శ్రీ నాగం జనార్ధనరెడ్డి నుండి తీవ్ర అంతరాయం )

జనార్ధనరెడ్డిగారూ ఇప్పుడు రైతు సంక్షేమానికి సంబంధించి లఘు చర్చ. మిగతా అంశాలు ఇప్పుడు కాదు. అది చర్చించాలంటే దానికి సూచించాను. లేఖ వ్రాయండి it is not possible to discuss the other issues. That is the only option available. Now, you do not want to quote the Rule. . మీరు ఏదయినా ఒక రూల్ కోట్ చేయండి. ఒక ప్రొవిజన్ కోట్ చేయండి.

(ఈ సందర్భంలో గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు పోడియం వద్దకు చేరుకున్నారు )

ఒక లేఖ వ్రాయమన్నాను. మన పర్సనల్ ఇష్యూస్ కాదు. పబ్లిక్ ఇష్యూస్ మాట్లాడాలి. దానికిగాను ఒక మార్గం చూపించాను.

( అంతరాయం )

Janardhan Reddy garu there is no change in my stand. The issue before the House is short discussion. నేను మళ్లీ చదువుతున్నాను. Short discussion farmers relating to distribution of seed, fertilizers, waiver of agricultural loan including the monetary loss caused due to recent floods and the rehabilitation measures taken-up by the Government. కాబట్టి దీని మీద చర్చ ఉంది. అటువంటి పట్టింపుకు వెళ్లకుండా నాకు ఒక లేఖ వ్రాయమని చెప్పాను. ఒక మార్గం చెప్పాను. ఇలాగే పట్టుపడితే ఎలా? Do I allow the house to deteriorate and deteriorate further? ఒక రూల్, కన్వెన్షన్ ఉండాలి కదా? నేను ఒక మార్గం చూపించాను. నోటీస్ ఇవ్వమని చెప్పాను. మార్గం చెప్పాను.

( అంతరాయం )

నేను ఒక మార్గం చెప్పాను. Kindly understand. That is the only way available.

(interruptions)

**ఉ.11.40**

(పోడియం వద్దనున్న తెలుగుదేశం గౌరవ సభ్యులు తీవ్ర అంతరాయం కలిగించసాగారు )

మిస్టర్ స్పీకర్: చూడండి....... నిన్న ఒక రోజు వృథాగా పోయింది. మళ్లీ ఈరోజు కూడా పోతోంది. పర్సనల్ఇష్యూపైన లెటర్ రాయండి. అది తప్ప ఈ సభలో వేరే మార్గం లేదు. ఈ రోజు రైతు సమస్యలపైన చర్చ ప్రారంభించండి. పర్సనల్ ఇష్యూను హౌస్‌లో ఏ రూల్ క్రింద టేకప్ చేయాలో నేనే ఒక మార్గం సూచించాను. It is already 11.40, please start. Please write a letter for the personal issue and it will be resolved. What more do you want?

(స్పీకర్ పోడియం వద్దనున్న తెలుగుదేశం గౌరవ సభ్యులు తమ అంతరాయాన్నికొనసాగిస్తూనే వున్నారు.)

Only short discussions. Nothing else. Please

(తెలుగుదేశం సభ్యుల అంతరాయం కొనసాగింపు)

I told you to please give me a letter. You avail that opportunity. It is a personal matter. Let me examine that. Meanwhile, let us get on to the short discussions. You will be losing one more day. It is already 11.45 A.M. We will find a way out. What more can I do? What is this? మీ రెస్క్యూకి వచ్చాను కదా? అందుకే మీరు లెటర్ ఇవ్వమని చెబుతున్నాను. నేను మీకు మార్గం సూచించాను. దానిని అవైల్ చేసుకోండి. ఇంతకంటే ఎక్కువ ఏం చేయాలి? మీరు ఏ ఒక్క రూలూ కోట్ చేయటం లేదు. మిమ్ములను ఏదైనా రూల్ కోట్ చేయమని చెప్పాను. అదేం లేదు. ఇక్కడకొచ్చి నిలబడితే ఎట్లా? ఇటీజ్ ఎపర్సనల్ మేటర్. దానిపై నాకు ఒక లేఖ ఇవ్వండి. దానిని ఎగ్జామిన్ చేస్తానని చెప్పాను. ఇప్పుడు రైతు సమస్యలపైన మాట్లాడండి. It is already quarter to Twelve. ఈపట్టింపులొద్దండీ. We will find a way out? హౌస్‌లో నిర్ణయం జరిగేదు కాదు అది. It is a personal matter. దానిపై నాకు ఒక లెటర్ ఇవ్వండి. What more can I do. రూల్స్‌లో ప్రొవిజన్ లేకపోయినా నేనే మార్గాలు సూచించాను. What is this?

శ్రీకె.రోశయ్య: అధ్యక్షా, వ్యవసాయం దెబ్బతిన్నదని, ఎరువులు లభ్యం కాక ఇబ్బందులెదుర్కొంటున్నరైతాంగ సమస్యల మీద చర్చించాలని మొన్న బీఏసీలో అనుకున్నాము. నిన్ననే అది అయిపోతుందనుకున్నా నిన్న రాలేదు. కనీసం ఈ రోజైనా ఆ సమస్యలు చర్చకు తీసుకొని అది ముగిస్తే మరొక సమస్యను రేపు తీసుకోవటానికి వీలుంటుంది. అలా కాకుండా మన సభా సమయాన్నంతా ఈ రోజు కూడా ఇలాగే అజెండాలో లేని విషయాల మీద వృధా చేసుకొని ఏ ఒక్క ప్రజా సమస్యా చర్చకు రాలేదని బైటికెళ్లి వాపోతే లాభం లేదు. నేను వారికి మనవి చేసేదేమంటే ఈ సబ్జెక్టుపై చర్చించటానికి వారికిష్టం లేకపోతే వదిలిపెట్టమనండి. ఇష్టమున్న వాళ్లు, వ్యవసాయం పై ఆసక్తి వున్న వాళ్లు, రైతుల ఇబ్బందులు తెలిసిన వాళ్లు, మాట్లాడే వాళ్లు చాలా మంది వున్నారు. అలాంటి వారికి అవకాశం కల్పించండి.

MR SPEAKER: I have suggested on the issue. The matter is closed. It is for them to re-look into it. You either quote a Rule or give a letter, so that I can examine it. That is the only provision available.

( శ్రీ పి. కేశవ్ గారి నుంచి అంతరాయం )

అందుకే చెప్పాను కదా? పర్సనల్ ఇష్యూ మీద మీరు ఒక లేఖఇవ్వండి. దానిని ఎగ్జామిన్ చేస్తాను. మొదలు రైతుల సమస్యల మీద చర్చ ప్రారంభించండి. తరువాత దానిపై మాట్లాడదాము.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, తమరు ఒక మార్గాన్ని సూచించారు. మీరివ్వమన్నట్లుగా లేఖ ఇచ్చేదానికి మేం తయారుగా లేమన్నట్లు, ఈ సభను మేమిలాగే నిర్దేశిస్తామనుకుంటే ఎవరి పాత్రలు ఏ విధంగా మారిపోతాయో ఒకసారి ఆలోచించుకోమనండి.

MR SPEAKER: I wanted you to give me a letter. Please send me a letter. I will examine it. You can save the time. Let us get on to the agenda. You wanted discussions on the farmers issue.

(పోడియం వద్దనున్న తెలుగుదేశం గౌరవ సభ్యులు "ప్రజాస్వామ్యాన్ని కాపాడండి " అంటూ నినాదాలివ్వసాగారు.)

MR SPEAKER: I made a suggestion. My final advise to the Hon'ble Members is మొదలు మీరు చర్చను ప్రారంభించండి. ఆ ఇస్యూ మీద నాకు ఒక లేఖ ఇవ్వండి. Let me look into the letter and I will examine it. In the mean while, you please take up farmers' issues. So let us not get into the personal matters. Let us start the public issues. It is already 11.45 A.M., kindly start the short discussions.

(interruption by the Telugu Desam Party Members)

MR SPEAKER: Let us take up the debate. This matter, I will examine it. I only gave you that option. We will take the action. Please begin the discussions. My appeal to all the Members is మొదలు చర్చ ప్రారంభించండి. ప్రివిలెజ్అంశాన్ని ఆతరువాత టేకప్చేద్దాము. దానిపై ఒక లెటర్ ఇవ్వండి. I will find the way out. There is no provision in the Rule. Let us begin the debate. If you are insisting, you will be losing a day. I said, I will look into the matter. I will examine it. Flexibility వుండాలండీ. I only shown you the way. My last and final appeal

(పోడియం వద్దనున్న తెలుగుదేశం గౌరవ సభ్యులు " ప్రజాస్వామ్యాన్ని కాపాడండి" అంటూ మళ్లీ నినాదాలు చేయసాగారు.

If you continue like this, the House will be adjourned for the day and you will lose one more day. That's why I am requesting you to please go back to your seats. I have shown you the way.

(పోడియంవద్దనున్న తెలుగుదేశం గౌరవ సభ్యులు "ప్రజాస్వామ్యాన్ని కాపాడండి" అంటూ నినాదాలు కొనసాగిస్తూనే వున్నారు.)

ఉ.11.50

MR. SPEAKER: (Addressing the Minister for Agriculture) I have made a suggestion that the discussion on farmers' welfare will be taken up from TDP side. After that you will be given an opportunity to give the reply. First the House has to come to order.

(INTERRUPTIONS)

రైతు సంక్షేమం పై చర్చ ప్రారంభిస్తారు, తెలుగుదేశం పార్టీ నుంచే చర్చ ప్రారంభమవుతుంది. నాకు inherent powers వున్నాయి, వాస్తవమే. కానీ నాపై బాధ్యతలు కూడా వున్నాయి. హౌస్కు సంబంధించిన రూల్స్ అండ్ రెగ్యులేషన్స్, కన్వెన్షన్స్ను కాపాడే బాధ్యత నాకుంటుంది. వాటిపై మీకు అవగాహన కల్పించే బాధ్యత కూడా నాకుంటుంది. మిమ్ములను అవగాహనపరిచాను. మీకు సూచించాను. మీరు

అడగకముందే నేను చెప్పాను, మీరొక ఒక లేఖ రాయండి. నిన్న జరిగిన ప్రివిలేజ్ ఇష్యూపై మాట్లాడతారు, దానిపై తగిన నిర్ణయం తీసుకుంటాను, ఇప్పుడు మాత్రం రైతు సంక్షేమంపై మాట్లాడండని చెప్పాను. కానీ మీరు మాత్రం పట్టింపుతో ఉన్నారు. I cannot go beyond this. I have given you all the options. మీకు అన్ని మార్గాలు చూపించాను. It is a personal matter. ఇందులో పట్టింపేముంది? On public issues, మీరు మాట్లాడండని చెప్పాను. ఆ విషయాన్ని నేను సెటిల్ చేస్తాను , ఇంతకంటె further flexibility నాకైతే ఏమీ కనిపించడం లేదు. I am sorry! You are losing one more day. This is a limited session. I advise you to please go back to your seats. ఇది లిమిటెడ్ సెషన్.

( ఈ దశలో పోడియం దగ్గర వున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు – ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి – అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేయసాగారు.)

It is already 12' o clock. My dear friends, I am sorry, I have tried my best. The House is adjourned to meet at 8.30 a.m., tomorrow.

(Then the House adjourned at 11.53 a.m., to meet again at 8.30 a.m., on Thursday, the 28th August, 2008)